RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 25, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, బుధవారం - 30 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## 'పెగాసస్'పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదు

అది ఎలా? ఎవరిపై ఉపయోగించారనే విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది




దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం మరోసారి తెరపైకి

## పాక్ నడ్డి విరిగేలా..




ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ సమావేశం

వారం వ్యవధిలోనే సీసీఎస్ భేటీ జరుగుతుండడం గమనార్హం

సరిహద్దుల్లో భద్రతా బలగల సన్నద్ధత, ఉగ్రవాదుల కోసం కొనసాగుతున్న ఆపరేషన్

## నేడు తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు...




### ఈసారి చాలా స్పెషల్

మధ్యాహ్నం 1 గంటకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల

మార్చి 21 - ఏప్రిల్ 4 వరకు జరిగిన పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరు

ఈసారి మార్కుల మెమోలో గ్రేడ్‌లతో పాటు సబ్జెక్టుల వారీగా మార్కులు

కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కు కూడా గ్రేడ్‌లు కేటాయింపు

## భగవద్గీత శ్లోకంతో... ఆసక్తికర ట్వీట్ చేసిన స్మితా సబర్వాల్




- స్మితా సబర్వాల్ ను బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 'కర్మణ్యే వాధికారస్తే' అంటూ స్మిత ట్వీట్
- పర్యాటక శాఖలో అత్యుత్తమ సేవలు అందించానన్న స్మిత

# మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు
- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హోటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన
- హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం



హైదరాబాద్, : ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న మిగతా..2లో

## నాడు కేసీఆర్‌తో ఆమరణ దీక్ష చేయించింది మేమే!




- కేసీఆర్ సభ విజయవంతం కావదానికి కాంగ్రెస్ కారణమన్న జగ్గారెడ్డి
- కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రంలో శాంతి, స్వేచ్ఛ నెలకొన్నాయని వ్యాఖ్య
- కేసీఆర్ సభ విజయవంతం వెనుక కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ ఉందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షాల సభలకు అవకాశం ఇవ్వలేదని ఆరోపణ

# బీఆర్ఎస్ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది: మంత్రి ఉత్తమ్

- కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం బీఆర్ఎస్‌వాళ్లు తప్పుడు ప్రచారాలు చేశారు
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించింది బాధ్యత గల పౌరుడిగా మాట్లాడుతున్నా.
- 38వేల కోట్లతో తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం అనాడు వైఎస్సార్ శంకుస్థాపన
- కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలు పెంచింది
- చట్టప్రకారం గత ప్రభుత్వ పాలకులు, అధికారులపై చర్యలు




హైదరాబాద్, : మేడిగడ్డ ప్రాజెక్టు కట్టింది.. కూలిపోయింది.. ఈ విషయాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికగా ఇచ్చిందని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనేనని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై తెలంగాణ సచివాలయంలో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారాయన. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించింది బాధ్యత గల పౌరుడిగా మాట్లాడుతున్నా. మిగతా..2లో

# చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు : వైఎస్ జగన్

- జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీద
- మే నెలలోపు మండల కమిటీలు పూర్తిచేయాలి
- జిల్లాల్లో మీరే సర్వం. మీరే పార్టీ.. పార్టీయే మీరు
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది
- మనమంతా రాజకీయ నాయకులం
- మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు
- విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే

రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది



గుంటూరు,: సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదంటూ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. మిగతా..2లో

## ఏపీలో 41 మంది కూటమి ఎమ్మెల్యేలు మళ్లీ గెలవరా ?

### తాజా సర్వే సంచలనం..!

ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం క్షేత్రస్థాయిలో తీవ్ర విమర్శలు

92 శాతం వన్ టైమ్ ఎమ్మెల్యేలు మొదటిసారి, చివరి సారి అంటూ మరో కామెంట్ పెట్టారు




**అమరావతి,:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలైంది. ఈ 10 నెలల్లో ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో కాస్త పక్కనబెడితే ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం క్షేత్రస్థాయిలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నేరుగా కేబినెట్ భేటీల్లో, కూటమి పార్టీల భేటీల్లో పదే పదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా ఎమ్మెల్యేలు తమ పనితీరు మార్చుకోవడం లేదని మరోసారి నిరూపణ అయింది. తాజాగా వెలువడిన ఓ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈసారి కూటమి కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని చెప్పిన సర్వే నిపుణుల్లో ప్రవీణ్ పుల్లట ఒకరు. ఆయన చెప్పిన అంచనాలు ఎన్నికల్లో దాదాపు నిజమమయ్యాయి. దీంతో కూటమి ఘన విజయం సాధించింది. అయితే గెలుపు తర్వాత కూటమి పనితీరు ఆశాజనకంగా లేదని ఇప్పటికే పలుమార్లు ట్వీట్ల రూపంలో వెల్లడించిన ప్రవీణ్ పుల్లట తాజా గణాంకాల ప్రకారం ఈసారి 41 మంది కూటమి ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ రాదని, వచ్చినా ఓడిపోతారని ఎక్స్ లో ట్వీట్ చేశారు. దీంతో ఆయన ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కూటమి ప్రభుత్వానికి సంవత్సరం పూర్తికావస్తున్న తరుణంలో త్వరలో మరిన్ని సంచలనాలు బయటపెడతానంటూ ప్రవీణ్ పుల్లట మరో ట్వీట్ చేశారు. 92 శాతం వన్ టైమ్ ఎమ్మెల్యేలు మొదటిసారి, చివరి సారి అంటూ మరో కామెంట్ కూడా పెట్టారు. అయితే ఇది ఎవరి గురించి అన్న విషయం మాత్రం చెప్పలేదు. దీంతో త్వరలో ప్రవీణ్ పుల్లట పూర్తిస్థాయిలో సర్వే బయటపెడతారా లేక ఇలా హింట్స్ తో సరిపెడతారా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు




- వివేకా హత్య కేసులో ముందస్తు బెయిల్ పై ఉన్న అవినాశ్ రెడ్డి
- బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్
- తదుపరి విచారణను జులై చివరకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళి అర్పించిన పవన్ కళ్యాణ్




మా అబ్బాయికి పిచ్చి కలలు వస్తుంటే సైకియాట్రిస్ట్ కు చూపించాం...

మధుసూదన్ కొడుకు పరిస్థితి బాధాకరం: పవన్ కళ్యాణ్

దాడిలో మరణించిన మధుసూదన రావు కుమారుడి మానసిక స్థితిపై తీవ్ర ఆవేదన

తన కుమారుడి అనుభవంతో పోల్చి పరిస్థితి తీవ్రతను వివరణ

కళ్లెదుటే తండ్రి హత్యను చూసిన పదేళ్ల బాలుడి వేదన వర్ణనాతీతమని వెల్లడి

# ‘పెగాసస్’పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: పెగాసస్ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని పేర్కొంది. అయితే.. అది ఎలా? ఎవరిపై ఉపయోగించారనే విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని ప్రముఖ పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో.. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగింది. పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా? అనే విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని, దానిని బయట పెట్టాలని ధర్మాసనాన్ని కోరారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తాం. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు(పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ..). కాబట్టి మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది” అని ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. “దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం” అని ధర్మాసనం స్పష్టం చేసింది.

పెగాసస్ వ్యవహారం ఏంటంటే..

ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ ‘పెగాసస్’ స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటుంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది.

# పాక్ నడ్డి విరిగేలా..

## ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ నేతృత్వంలో నేడు కేబినెట్ సమావేశం జరగనుంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యం కారణంగా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. గత సమావేశంలో భద్రతా క్యాబినెట్ కమిటీ పాకిస్తాన్ పై పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. వారం వ్యవధిలోనే సీసీఎస్ భేటీ జరుగుతుండడం గమనార్హం. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేత , దౌత్య సంబంధాల తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత, పాకిస్తాన్ జాతీయుల వీసా రద్దు తదితర నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో.. సరిహద్దుల్లో భద్రతా బలగల సన్నద్ధత, ఉగ్రవాదుల కోసం కొనసాగుతున్న ఆపరేషన్, పాకిస్తాన్‌పై ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవడంపై కేబినెట్ చర్చించనుంది. ఆ వెంటనే ఆర్థిక భద్రతా కమిటీ జరుగుతుండడంతో పాక్ నడ్డి విరిగేలా ఈ నిర్ణయాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. పహల్గాం దాడి జరిగిన మరుసటిరోజు ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ సమావేశమైంది. ఈ ఉన్నత స్థాయి భేటీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ హాజరయ్యారు. కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్, రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సహా ప్రధానమంత్రి ఇద్దరు ప్రిన్సిపల్ కార్యదర్శులు పీకే మిశ్రా, శక్తికాంతదాస్‌లు పాల్గొన్నారు. ఈ కమిటీలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఉన్నప్పటికీ.. అమెరికా పర్యటనలో ఉన్నందున హాజరుకాలేకపోయారు.

# నేడు తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు... ఈసారి చాలా స్పెషల్

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సుమారు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి కావడం, నూతన విధానంలో మార్కుల మెమోల జారీపై స్పష్టత రావడంతో ఫలితాల విడుదలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

### మార్కుల మెమోలో మార్పులు

ఈ సంవత్సరం నుంచి పదో తరగతి మార్కుల మెమోల విధానంలో ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మార్పులు చేసింది. గతంలో కేవలం సబ్జెక్టుల వారీగా గ్రేడ్లు, సీజీపీఏ మాత్రమే ఇచ్చేవారు. అయితే, ఇక నుంచి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్ మార్కులను విడివిడిగా చూపించడంతో పాటు, మొత్తం మార్కులు, గ్రేడ్‌లను కూడా మెమోలో పొందుపరచనున్నారు. అలాగే, విద్యార్థి ఉత్తీర్ణత (పాస్/ఫెయిల్) వివరాలను కూడా స్పష్టంగా పేర్కొంటారు. బోధనేతర కార్యక్రమాల్లో (కో-కరిక్యులర్ యాక్టివిటీస్) విద్యార్థుల ప్రతిభకు కూడా గ్రేడ్లు ఇవ్వనున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ వంటి నాలుగు విభాగాలకు సంబంధించిన గ్రేడ్లను కూడా మార్కుల మెమోలో ముద్రించనున్నట్లు అధికారులు తెలిపారు.

# నాడు కేసీఆర్‌తో ఆమరణ దీక్ష చేయించింది మేమే!

హైదరాబాద్, : బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 2009 నాటి దీక్షపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమం చేశారని, కష్టాలు పడ్డారని, అందులో ఎవరికీ అనుమానం లేదని ఆయన అన్నారు. అయితే, తెలంగాణ కోసం ఆయన దీక్ష చేస్తున్న సమయంలో ఒకానొక దశలో వెనక్కి తగ్గే పరిస్థితి కనిపించిందని, ఆ సమయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలందరూ కలిసి కోదండరాం, మంద కృష్ణ మాదిగ వంటి వారి ద్వారా ఆయనతో ఆమరణ నిరాహార దీక్షను కొనసాగింపజేశామని తెలిపారు. తాను నిజమే చెబుతున్నానని ఆయన స్పష్టం చేశారు.

### అందుకే సభ విజయవంతమైంది

కేసీఆర్‌కు తాము స్వాతంత్రం ఇచ్చామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్వాతంత్రం వల్లే బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి సభ విజయవంతమైందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షాలకు సభలు నిర్వహించుకోవడానికి అవకాశం ఎప్పుడూ ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే తెలంగాణ ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నారని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ పరిస్థితి లేదని విమర్శించారు. ప్రతిపక్షాలకు సభలు, సమావేశాలు పెట్టుకునే అవకాశమే ఇవ్వలేదని, పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నాయకులను నిర్బంధాలకు గురిచేశారని ఆరోపించారు. ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నారని పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో ప్రజలకు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం కూడా దక్కలేదని, కానీ తమ ప్రభుత్వం ఆ స్వేచ్ఛను కల్పించిందని తెలిపారు. రైతుల సంక్షేమం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగ్గా పనిచేస్తోందని జగ్గారెడ్డి అన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించడం ద్వారా రైతులకు గత ప్రభుత్వం కంటే అధిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. “ఐదు ఎకరాలు ఉన్న రైతుకు రైతుబంధు ద్వారా రూ. 75 వేలు వస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న రూ.500 బోనస్‌తో అదనంగా మరో రూ. 50 వేల వరకు లబ్ధి చేకూరుతుంది. ఇది రైతులకు సంతోషం కలిగించే విషయమే కదా” అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ విషయంలో ఎవరు గొప్పో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు మాఫీ చేయడం గొప్పదో, లేక కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే సంవత్సరంలో రూ. 22 వేల కోట్లు మాఫీ చేయడం గొప్పదో ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**అమరావతి,:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మంజూరైన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అవినాశ్ రెడ్డి తరపు న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. కౌంటర్ దాఖలుకు సమయం ఇస్తూ, తదుపరి విచారణను జులై చివరి వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, అప్పటికి తన పదవీకాలం ముగియనున్నందున, ఈ కేసు విచారణను వేరొక ధర్మాసనానికి బదిలీ చేసే అవకాశం ఉందని జస్టిస్ ఖన్నా సూచనప్రాయంగా తెలిపారు. విచారణ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తాజా దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. సీబీఐ అధికారి రాంసింగ్‌తో పాటు వివేకా కుమార్తె సునీతారెడ్డి, ఆమె భర్తపై గతంలో నమోదైన కేసు పూర్తిగా కక్షసాధింపు చర్య అని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఇద్దరు పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఎంపీ అవినాశ్ రెడ్డే ఈ కేసును బనాయించారని ఆరోపించింది. అవినాశ్ రెడ్డి బెయిల్‌పై బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్షులను ప్రభావితం చేయడం లేదా బెదిరించడం వంటివి చేస్తారనడానికి ఈ ఘటనే నిదర్శనమని ప్రభుత్వం తరపు న్యాయవాదితో పాటు, సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. అందువల్ల అవినాశ్ రెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం, విచారణను వాయిదా వేసింది.

# చంద్రబాబు చేస్తున్న విధ్వంసంఅంతా ఇంతా కాదు : వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి



ఈ భేటీలో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు సహా అనేక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి’ అని సూచించారు.

జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది

ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాలకోసం మీరు ఎదురు చూడొద్దు. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే మీరే. ప్రజలకు అండగా మీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల అది రాష్ట్రస్థాయి దృష్టిని ఆకర్షిస్తుంది. దీనిద్వారానే మీ పనితీరు బయటపడుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మన్ననలు పొందాల్సిన బాధ్యత మీది. సమాజంలో గొంతులేని వారికి బాసటగా నిలిచేది వైయస్సార్‌సీపీయే. ప్రతి సమస్యలోనూ బాధితులకు తోడుగా నిలిచేది వైఎస్సార్‌సీపీయే.

మే నెలలోపు మండల కమిటీలు పూర్తిచేయాలి

జూన్-జులైల్లో గ్రామస్థాయి, మున్సిపాలిటీలల్లో డివిజన్ కమిటీలు పూర్తిచేయాలి. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో బూత్ కమిటీలు ఏర్పాటు కావాలి. ఈమేరకు లక్ష్యంగా పెట్టుకోండి. జిల్లా స్థాయి నుంచి పార్టీని గ్రామస్థాయి వరకూ తీసుకువెళ్లే బాధ్యతల్లో మీరు ఉన్నారు. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగాలి. జిల్లా అధ్యక్షుల పాత్ర పార్టీలో చాలా కీలకమైనది. గ్రామస్థాయి బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటు అనేది అత్యంత కీలక విధుల్లో ఒకటి. పార్టీలో సమర్థులు ఎవరు, ప్రతిపక్షంలో ఎవరు లీడ్ చేయగలరు అని ఆలోచన చేసి మీకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు ఉండాలి. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషిగా చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది.

జిల్లాల్లో మీరే సర్వం. మీరే పార్టీ.. పార్టీయే మీరు

జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత మీది. మనసా వాచా కర్మేణా అదే తలంపుతో పార్టీని నడపాలి. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో గెలిపించే బాధ్యత మీది. అది మీ ప్రధాన బాధ్యత. దీనికోసం ఏం చేయాలన్నదానిపై మీరు గట్టిగా పనిచేయాలి. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ప్రతి కమిటీ బలంగా ఉండాలి. ఏదైనా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పనితీరు బాగోలేకపోతే పిలిచి చెప్పగలగాలి. అప్పటికీ పనితీరు బాగోలేకపోతే ప్రత్యామ్నాయం చూడ్డంలో మీ భాగస్వామ్యం కీలకం. పార్టీలో ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పుడు పిలిచి సమన్వయం చేయాల్సిన బాధ్యత మీది. మీ పరిధిలో 7కు ఏడు గెలిపించాల్సిన బాధ్యత మీది. బాధ్యత, అధికారం రెండూ తీసుకోండి. మీరు సమర్థులని భావించి, మీకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయం చేయడం, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీ నిర్మాణం మీ ప్రధాన బాధ్యత. అలాగే ప్రజా సంబంధిత అంశాల్లో చురుగ్గా ఉండాలి.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది. భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ బయటపడుతుంది. అప్పుడే ఆ బ్యాట్స్‌మెన్ ప్రజలకు ఇష్టుడు అవుతాడు. ఇదికూడా అంతే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనం చేసే పనులవల్ల మనం ఎలివేట్ అవుతాం. ప్రజల దగ్గర, పార్టీలోనూ గౌరవం పెరుగుతుంది. ఇమేజీ పెరుగుతుంది. మన పనితీరు వల్లే మనం మన్ననలను పొందగలుగుతాం. అందరూ ధోనీల్లా తయారు కావాలి. అప్పుడే మీ జిల్లాల్లో ఏడుకు ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలవగలుగుతాం. జిల్లాల్లో ఏ జరిగినా మీరు ప్రజల తరఫున నిలబడాలి.కార్యక్రమాలు చురుగ్గాచేయాలి, ఆయా కార్యక్రమాల్లో పాల్గొనాలి. ప్రజా వ్యతిరేక అంశాలమీద గట్టిగా పోరాటం చేయాలి. లేదంటే పార్టీపరంగా మనం అవకాశాలను కోల్పోయినట్టే. బాధితులకు మనం అండగా ఉండాలి.

మనమంతా రాజకీయ నాయకులం

మనమంతా రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకోసం పెట్టామనే విషయం మరిచిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు వచ్చిన అవకాశాలను వదిలిపెట్టకూడదు. జిల్లాస్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను మీరు బాగా వెలుగులోకి తీసుకు వస్తేనే ప్రజలకు దగ్గరవుతాం. మనం అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలం. ప్రజలకు మరింత మంచి చేయాలన్న తపన, తాపత్రయం ఉంది కాబట్టే రాజకీయాలు చేస్తున్నాం. నాన్నగారు చనిపోయిన తర్వాత ప్రతి ఇంట్లో నా ఫొటో ఉండాలనుకున్నాను కాబట్టే నేను రాజకీయాలు చేస్తున్నాను. అలాగే ప్రతి జిల్లాల్లో మీ సేవల గురించి మాట్లాడుకోవాలి.రెండు మూడు సంవత్సరాలు అయితే కాని ప్రభుత్వ వ్యతిరేకత సాధారణంగా బయటకు కనిపించదు. కాని ఏడాదిలోపే ప్రభుత్వంమీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ నిర్మాణం పూర్తిచేయాలి. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటుంది. అందరం కలిసికట్టుగా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలి. అందుకనే పార్టీ పరంగా నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాలి. గ్రామస్థాయిలోకూడా కమిటీలు, బూత్ కమిటీల ఏర్పాటు పూర్తిచేస్తే పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నట్టు అవుతుంది ప్రతి జిల్లాల్లో పార్టీ నిర్మాణం ద్వారా దాదాపు 12వేల మంది పార్టీ కార్యక్రమాలకోసం మీకు అందుబాటులో ఉంటారు. ప్రతి నియోజకవర్గంలో కూడా దాదాపుగా 1500 మంది ఉంటారు.

మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రైతుల తరఫున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి.

# బీఆర్ఎస్ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది: మంత్రి ఉత్తమ్

మొదటి పేజి తరువాయి



తెలంగాణ ఆర్టిక వ్యవస్థకు సంబంధించింది బాధ్యత గల పౌరుడిగా మాట్లాడుతున్నా. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం బీఆర్ఎస్‌వాళ్లు తప్పుడు ప్రచారాలు చేశారు. 16 లక్షల ఎకరాల ఆయకట్టు కోసం.. 38వేల కోట్లతో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం అనాడు వైఎస్సార్ శంకుస్థాపన చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రీ ఇంజినీరింగ్, రీ డిజైనింగ్ చేసింది. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలు పెంచింది. కమీషన్లకక్కుర్తి కోసం ప్రాణహిత డిజైన్ మార్చింది. చివరకు తుమ్మిడిహెట్టి వద్ద కట్టాల్సిన బ్యారేజి...మేడిగడ్డ వద్ద వంద మీటర్ల హైట్ తో కట్టారు. దీని వల్ల ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగింది. తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చే బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద తప్పు చేసింది. బ్యారేజీల నిర్మాణ సమయంలోనే లోపాలు తెలిసినప్పటికీ సరిదిద్దుకోలేదు. సుందిళ్ల, అన్నారం దగ్గర సాయిల్ టెస్ట్ చేయలేదు. ప్రారంభానికి ముందే లోపాలు బయటపడ్డాయి.. కానీ, బీఆర్ఎస్ ఒప్పుకోలేదు. దీంతో తీవ్ర నష్టం జరిగింది. కాళేశ్వరం డిజైన్లు ఒకలా ఉంటే.. మరోలా నిర్మాణం చేశారు. ప్రాజెక్టు కోసం 85 వేల కోట్లు అంచనా వేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం లోన్లు ఇవ్వలేదు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలింది. ఎన్‌డీఎస్ఏ మేడిగడ్డ పరిశీలనకు వచ్చింది గత ప్రభుత్వం పాలనలోనే. మేడిగడ్డ లో డిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్‌డిఎస్ఏ రిపోర్ట్ గత ప్రభుత్వ హయంలోనే ఇచ్చారు. ఎన్‌డీఎస్ఏ అథారిటీ బిల్లుకు పార్లమెంట్‌లో బిఆర్ఎస్ మద్దతు పలికింది. దేశంలో 5600 బ్యారేజీలు, డ్యామ్‌లను ఎన్‌డీఎస్ఏ పర్యవేక్షిస్తోంది. దేశంలో ఏ బ్యారేజీకి ఎలాంటి సమస్య వచ్చినా ఎన్‌డీఎస్ఏ నుంచే అభిప్రాయం చెప్తుంది. ఎన్‌డీఎస్ఏ లో జాతీయ అంతర్జాతీయ నిపుణులు ఉన్నారు. అలాంటిది ఎన్‌డీఎస్ఏ నిపుణులను సైతం బిఆర్ఎస్ నాయకులు కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రంపై లక్షన్నర కోట్ల భారం పడుతోంది. ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులకు మిత్తి ఏడాదికి 16వేలు కట్టాల్సి వస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌కు లేఖ చేశాం. 14 నెలలు పరిశీలించి నివేదిక రూపొందించింది. గత ప్రభుత్వ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది తుమ్మెడిహట్టి దగ్గర రెండు ప్రాజెక్టులు కడతామన్నారు. తట్టెడు మట్టి కూడా పోయలేదు. పైగా అక్కడ నీటి లభ్యత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు.. లొకేషన్ పెద్ద మిస్టేక్. అది కూలినప్పుడు కేసీఆర్ సీఎంగా ఉన్నారు. వాల్స్, భీమ్స్‌లో రంధ్రాలు వచ్చాయని ఎన్‌డీఎస్ఏ పేర్కొంది. ఇంతకన్నా సిగ్గు చేటు ఉంటుందా?. సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి.. అనవసర మాటలు మాట్లాడుతున్నారు అని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. కాళేశ్వరాన్ని ఉపయోగించుకునే స్థితి లేదని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. రీడిజైన్ చేసి నిర్మాణం చేయాలని చెప్పింది. రిపోర్ట్ ఆధారంగానే ముందుకు వెళ్తాం ప్రాజెక్టు తప్పిదాలకు కారణమైన అధికారుల పై చట్టప్రకారం చర్యలు ఉంటాయి. అధికారులు తప్పిదాలు చేయడానికి కారణమైన వ్యక్తి గత ప్రభుత్వ పెద్ద కేసీఆర్ . చట్టప్రకారం గత ప్రభుత్వ పాలకులు, అధికారులపై చర్యలు ఉంటాయి. రాబోయే కేబినెట్ భేటీలో ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ పై చర్చ జరుపుతాం. క్యాబినేట్ లో చర్చించిన తర్వాత ప్రాజెక్టు పై తదుపరి కార్యాచరణ ప్రకటన చేస్తాం.

# మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

మొదటి పేజి తరువాయి

పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# భగవద్గీత శ్లోకంతో... ఆసక్తికర ట్వీట్ చేసిన స్మితా సబర్వాల్



**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న స్మితా సబర్వాల్‌ను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆమె స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్‌కు పర్యాటక శాఖ బాధ్యతలను అప్పగించింది. స్మితా సబర్వాల్‌ను రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీ నేపథ్యంలో ఎక్స్ వేదికగా స్మితా సబర్వాల్ స్పందించారు. భగవద్గీతలోని “కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన” శ్లోకాన్ని ఉటంకిస్తూ ఆమె తన పోస్ట్‌ను ప్రారంభించారు. “పర్యాటక శాఖలో నాలుగు నెలలు పనిచేశాను. నా వంతుగా అత్యుత్తమంగా సేవలు అందించేందుకు ప్రయత్నించాను. రాష్ట్రానికి మొట్టమొదటిసారిగా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 2025-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాం. ఇది ఇప్పటివరకు నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశానిర్దేశం చేయడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించడానికి బలమైన పునాదిగా నిలుస్తుంది” అని ఆమె వివరించారు. హైదరాబాద్ లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల గురించి ఆమె ప్రస్తావిస్తూ... “ఒక గ్లోబల్ ఈవెంట్‌కు అవసరమైన ప్రణాళిక, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పునాది వేశాను. ఇది అనేక అవకాశాలకు తలుపులు తీస్తుందని నేను విశ్వసిస్తున్నాను. పర్యాటక శాఖలో పనిచేయడం గర్వంగా, గౌరవంగా భావిస్తున్నాను” అని అన్నారు. స్మితా సబర్వాల్ చేసిన ఈ పోస్ట్‌పై పలువురు నెటిజన్లు స్పందిస్తూ, పర్యాటక రంగంలో ఆమె చేసిన కృషిని ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, ఇటీవల హైదరాబాద్ శివార్లలోని కంచ గచ్చిబౌలి భూముల కేటాయింపు వ్యవహారంలో స్మితా సబర్వాల్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చర్చనీయాంశమైంది. ఈ వివాదం నేపథ్యంలోనే ఆమెపై బదిలీ వేటు పడి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గచ్చిబౌలి భూముల అంశంలో ఆమెకు పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం కూడా తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఆమెను తక్కువ ప్రాధాన్యత కలిగిన ఆర్థిక సంఘానికి బదిలీ చేశారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళి అర్పించిన పవన్ కళ్యాణ్

అమరావతి,: పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన జనసేన క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ రావుకు ఇవాళ జనసేన పార్టీ నివాళి కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన, తండ్రిని పోగొట్టుకుని మధుసూదన్ కుమారుడు అనుభవిస్తున్న మానసిక వేదనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు నివాళి అర్పించే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కళ్లెదుటే తండ్రిని ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని చూసిన పదేళ్ల బాలుడి పరిస్థితిని తలచుకుని ఉద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఇటీవల సింగపూర్ లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని గుర్తుచేసుకున్నారు. “మొన్న జరిగిన అగ్ని ప్రమాదంలో నా కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అయినా కూడా, కింద పడిపోయినట్లు కలలు వస్తున్నాయని భయపడుతున్నాడు. దీనికే మేము ఆందోళన చెంది సైకియాట్రిస్ట్ కు చూపిస్తున్నాం” అని తెలిపారు. ఈ చిన్న సంఘటనకే తన కుమారుడు భయపడుతుంటే, కళ్ల ముందే తండ్రిని అత్యంత దారుణంగా ఉగ్రవాదులు కాల్చి చంపుతుంటే చూసిన పదేళ్ల బాలుడు మధుసూదన్ రావు కుమారుడి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని పవన్ అన్నారు. ఆ పసి బాలుడు అనుభవిస్తున్న వేదన వర్ణనాతీతమని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతిచెందిన క్రియాశీలక జనసైనికుడు మధుసూదన రావు గారి కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సహాయం ప్రకటిస్తున్నానని పవన్ తెలిపారు. ఇది ఆర్థిక సాయంలా కాకుండా వారి కుటుంబానికి మేమున్నాం అనే భరోసా ఇస్తుందని భావిస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలుగా ఎవరి కుటుంబానికి అండగా ఉంటాం అని వెల్లడించారు.

# ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ ను ఏకిపారేసిన భారత్



ఢిల్లీ: ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఉగ్రవాదులకు తమ దేశం మద్దతు ఇవ్వడమే కాకుండా, వారికి శిక్షణ కూడా ఇస్తోందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా అంగీకరించిన విషయాన్ని భారత్ ప్రముఖంగా ప్రస్తావించింది. పాకిస్థాన్ ఈ అంతర్జాతీయ వేదికను దుర్వినియోగం చేస్తూ, భారత్‌పై నిరాధార ప్రచారానికి పాల్పడుతోందని మండిపడింది. భారత డిప్యూటీ పర్మినెంట్ రెప్రజెంటేటివ్ యోజన పటేల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ తీరును తీవ్రంగా ఖండించారు. “ఒక నిర్దిష్ట ప్రతినిధి బృందం ఈ వేదికను దుర్వినియోగం చేయడం, దాని ప్రాముఖ్యతను తగ్గించడం దురదృష్టకరం. భారత్‌పై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల ఓ టెలివిజన్ ఇంటర్వ్యూలో పాక్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ, నిధులు సమకూర్చడం వంటి చరిత్రను అంగీకరించిన విషయాన్ని ప్రపంచమంతా విన్నది” అని యోజన పటేల్ గుర్తు చేశారు. “ఈ బహిరంగ ఒప్పుకోలు ఎవరినీ ఆశ్చర్యపరచదు. ఇది ప్రపంచ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, ప్రాంతాన్ని అస్థిరపరుస్తున్న పాకిస్థాన్‌ను ఒక బాధ్యతారహిత రాజ్యంగా బయటపెడుతోంది. ప్రపంచం ఇకనైనా దీన్ని చూసీచూడనట్లు వదిలేయకూడదు” అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా నాయకులు, ప్రభుత్వాలు అందించిన బలమైన, నిస్సందేహమైన మద్దతుకు, సంఘీభావానికి భారత్ కృతజ్ఞతలు తెలుపుతోందని ఆమె చెప్పారు. ఉగ్రవాదం పట్ల అంతర్జాతీయ సమాజం జీరో టాలరెన్స్‌తో ఉందని చెప్పడానికి ఈ మద్దతే నిదర్శనమని అన్నారు. 2008 నాటి ముంబై దాడుల తర్వాత పౌరులు అత్యధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోయింది పహల్గామ్ దాడిలోనేనని ఆమె గుర్తు చేశారు. “ఐరాస భద్రతా మండలి తన ప్రకటనలో చెప్పినట్లుగా, ఇలాంటి నీచమైన ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిని, వాటిని నిర్వహించిన వారిని, నిధులు సమకూర్చిన వారిని, స్పాన్సర్ చేసిన వారిని కచ్చితంగా బాధ్యులను చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాలి” అని యోజన పటేల్ స్పష్టం చేశారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం,ఆర్థికాభివృద్ధి

**పాటంశెట్టి సూర్యచంద్ర - సామాజిక ఉద్యమకారుడు**




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఏప్రిల్ 29(**నేటి శుభోదయ**): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయం సాగు విధానాన్ని అందరూ ఆచరించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సులో పాల్గొని రైతన్నలను చైతన్యపరిచారు. పంటలకు రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వినియోగించడం వల్ల నేలతల్లిని నిర్జీవం చేస్తున్నామని, భూమిలో ఉండి పంటకు ఉపయోగపడే వానపాములు,అనేక రకాల మిత్ర జీవులు చనిపోవడం వల్ల నేల సహజ జీవం కోల్పోతుందని, రసాయనిక ఎరువులు పురుగు మందులతో పండించే పంటల వలన అందరికీ అనేక రకాల రోగాలు రావడం వ్యాధి నయం కోసం హాస్పటల్లో చేరి అప్పులు పాలవడం ప్రతి కుటుంబాల్లోనూ జరుగుతుందని భూమిని బలోపేతం చేయడానికి పంట దిగుబడి పెంచడానికి రసాయనిక ఎరువులు తగ్గించి, ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇచ్చే పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు చల్లడం ద్వారా 40నుండి50 రోజుల్లోనే భూమికి మంచి బలం ఆరోగ్యం చేకూర్చే సహజసిద్ధమైన ప్రకృతి ఎరువు తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవడం జరుగుతుందని, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం పంటలకు వాడటం తద్వారా ఆరోగ్యకరమైన పంట పండించడానికి అవకాశం ఉంటుందని పాటంశెట్టి సూర్యచంద్ర రైతన్నలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సూర్యచంద్ర అభినందించారు

# గిరిజన ఎమ్మెల్యే అంటే లోకువా?

**ఎమ్మెల్యే ఉన్నాడనుకున్నారా.**

**నా నియోజకవర్గంలో నాకు తెలియకుండా అభివృద్ధి పనులు చేపట్టడమేంటి?**

**అధికారులపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఫైర్**



ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ (ప్రత్యేక ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్మపేట మండలంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి షెడ్యూల్ ప్రకారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించాల్సి ఉంది. అయితే షెడ్యూల్లో పొందుపరచని రూ.15 కోట్ల వ్యయంతో 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనుల శంకు స్థాపనకు కూడా ఆర్ అండ్ బీ అధికారులు ఏర్పాట్లు చేశారు. కానీ తనకు తెలియకుండానే రోడ్డు శంకుస్థాపన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడంతో అధికారులపై జారె తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎమ్మెల్యే ఉన్నాడనుకున్నారా, గిరిజన ఎమ్మెల్యే పిచ్చోడిలా కనిపిస్తు న్నాడా..? అని అధికారులను నిలదీశారు.తన నియోజకవర్గంలో తనకు తెలియకుండానే అభివృద్ధి పనులను ఎలా ప్రారంభిస్తారు' అని ఫైర్ అయ్యారు. మంత్రి తుమ్మల అంటే తనకు గౌరవం ఉందని, కానీ అధికారులు తనని అవమా నించేలా వ్యవహరించడంతో తన మనో భావాలు దెబ్బతిన్నాయన్నారు. పర్యటన నుంచి తిరిగి వెళ్లిపోతానని ఎమ్మెల్యే జారె తెగేసి చెప్పారు. దీంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలుగజేసుకొని అధికారులు ఎమ్మెల్యేకి సమాచారం అందించక పోవడం వారి తప్పేనని, దీనిపై తర్వాత చర్చిద్దామని సముదాయించారు. జారెను మంత్రి తుమ్మల తన కారులో కూర్చోబె ట్టుకుని తీసుకువెళ్లారు. దీంతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయకుండానే పర్యటన ముందుకు సాగింది.

# భద్రాచలం సమస్యలను పరిష్కరించాలి.....!

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి**

**సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ): సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో సిపిఐ ఎం పార్టీ శ్రేణులు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా నివాస ప్రాంతాలలో మురుగునీరు చేరి దోమలు శరవిహారం చేస్తున్నాయని వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికి భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త ఏయటంతో పాటు సాయంత్రం పూట దాన్ని తగలబెట్టడంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకటి రెండు మూడు వార్డు ప్రజలు ఆ చెత్తతో వచ్చే దుర్గంధం తో రోగాల పాలవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. సిపిఐ ఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మేడే ను ఉత్సవంగా నిర్వహించాలి.....!

**సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు.**

**కార్మిక అడ్డాల వద్ద మేడే కరపత్రాలను పంపిణీ చేసిన సిఐటియు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 29, (నేటి శుభోదయ): కార్మికుల పండుగైన మేడే ను ఒక ఉత్సవంలా అన్ని కార్మిక వాడల్లో ఘనంగా నిర్వహించాలని ఈ వేడుకలలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంక్షిస్తూ మేడే కరపత్రాలను పట్టణంలోని కార్మిక కూడలి లా వద్ద పంపిణీ చేశారు ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కోడ్ల పేరుతో కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మేడేను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న హక్కులకు సూచికగా ప్రపంచ కార్మికుల ఐక్యతను తెలియజేస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నియమిస్తూ మేడే ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కార్మిక అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు ఎర్ర చొక్కాలు ధరించి ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కోర్ కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అప్పారి రాము అజయ్ కుమార్ గుమ్మడి నాగరాజు జాకీర్ గజ్జల సూర్యరాజు తదితరులు పాల్గొని కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు

# దిభూ భారతి చట్టంతోనే భూ సమస్యల పరిష్కారం

**భూ భారతి చట్టంతోనే రైతుల భూ సమస్యల పరిష్కారం అవుతాయని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి**




సంగారెడ్డి,జిల్లా:నారాయణఖేడ్:ఏప్రిల్ 29,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్): భూభారతి అవగాహన సదస్సులో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి



నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'భూ భారతి' చట్టం (భూమి హక్కుల రికార్డు -2025) మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి నారాయణఖేడ్ శాసనసభ్యులు లిడాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పొరపాట్లకు తావు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చాం పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోటాను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు బిఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూభారతి చట్టం తెచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు బిఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వే చేసి కొలతలు హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో 'భూధర్' కార్డు తీసుకొస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు నారాయణఖేడ్ %=ణా% అశోక్ చక్రవర్తి గారు మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు నారాయణఖేడ్ మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు మరియు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు, పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత అక్షయ తృతీయ ను జరుపుకుందాం

**ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు**

ఖమ్మం,(**నేటి శుభోదయ**): మనదేశంలో అక్షయ తృతీయ రోజు గొప్ప శుభ దినంగా భావిస్తాం ఆరోజున విలువైన ఆభరణాలను ఇంటికి తెచ్చుకోవడం శుభప్రదం అని విశ్వసిస్తాం అదే సందర్భంలో బాల్యవివాహాలు జరగకుండా మనమంతా ఐక్యంగా పోరాడాలని ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 30 న అక్షయ తృతీయ సందర్భంగా గత కొన్ని రోజులుగా




ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలో క్షేత్రస్థాయిలో హిందూ పూజారులు, ముస్లిం ఖాజీలు, క్రైస్తవ పాస్టర్లు ఫాదర్ లను భాగస్వాములను చేస్తూ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం తీవ్రమైన చట్ట వ్యతిరేకమైన నేరమని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలిపారు. ఈ అక్షయ తృతీయ నాడు ఖమ్మం జిల్లా అంతట బాల్యవివాహాలు జరగకుండా పిల్లల హక్కులు భంగం కలగకుండా పరిరక్షించడంలో తమ సంస్థ నిబద్ధతతో పనిచేస్తుందని మత గురువులందరూ కూడా మద్దతుగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎయిడ్ సంస్థ బాల్య వివాహ రహిత భారతదేశం కోసం పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్




భాగస్వామిగా ఉందని అది 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ సమాహారం అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని వివిధ మతాల పెద్దలు, గురువులు బాల్య వివాహ రహిత భారత్ కోసం విస్తృత అవగాహన ప్రచార కార్యక్రమాలు పాలుపంచుకుంటున్నారని సామాజిక బాధ్యతగా తమ వంతు మద్దతుని తెలియజేస్తున్నారని




ఖమ్మం జిల్లాలో ఏ దేవాలయం, మసీదు, చర్చి ఇతర ప్రదేశాలలో బాల్యవివాహాలు జరగమని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ విధంగా జిల్లాలో చిట్టచివరి వ్యక్తి వరకు కూడా బాల్య వివాహ రహిత భారత్ నినాదాన్ని తీసుకువెళ్లి సామాజిక సమీకరణ ద్వారా 2030 నాటికి




బాలివివాహాలు లేని భారతదేశ అన్ని చూడడమే తమ లక్ష్యమని ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా తమ నెట్వర్క్ ద్వారా రెండు లక్షలకు పైగా బాల్యవివాహాలను ఆపామని ఐదు కోట్లకు పైగా ప్రజల భాగస్వామ్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా బాల్యవివాహాలను నిర్మూలించడానికి భారత సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఇటీవల మార్గదర్శకాలు జారీ చేసిందని అందుకు అనుగుణంగానే జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలయన్స్ వ్యవస్థాపకులు భవన్ రిభవ్ రాసిన పుస్తకం వెన్ చిల్డ్రెన్ హావ్ చిల్డ్రన్ అత్యధిక ప్రాచుర్యం పొందిందని సంతోషం వ్యక్తం చేశారు. మత పెద్దల నుంచి వచ్చిన అపారమైన మద్దతుతో చాలా ఉత్సాహంగా ఉన్నామని బాల్య వివాహం అనే దారుణమైన నేరాన్ని అంతం చేయడంలో సంస్థ పోరాటం లో ఇది కీలకమైన ముందడుగు అని చట్టాలు ఉన్నప్పటికీ అవగాహన లేకపోవడం వలన జరిగే నష్టంగా అభివర్ణించారు. ఈ ఉద్యమంలో ప్రభుత్వ అధికారులు, మత పెద్దలు, సమాజ సేవకులు భాగస్వాములైనందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం బాల్య వివాహరహిత అక్షయ తృతీయ ను జరుపుకుంటారని విశ్వసిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

# మూడు హై లెవెల్ బ్రిడ్జిలు ప్రారంభించిన మంత్రి తుమ్మల

**వినాయకపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పూసుకుంట కట్కూరు మీదుగా రాచన్నగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ (ప్రత్యేక ప్రతినిధి) : దమ్మపేట మండలంలో ని పూసుకుంట, కట్కూరు గ్రామాలకు వెళ్ళే రహదారి లో నిర్మించిన మూడు హై లెవెల్ వంతెనల ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత మార్కెటింగ్ జౌళి శాఖల మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ,స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. వినాయకపురం ఆర్ అండ్ బి రహదారి నుంచి రాచన్నగూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూసుకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటూ గిరిజనులను అన్ని రంగాలలో ముందు ఉంచటానికి ప్రత్యేక చొరవ తీసుకుందని, దానికి అనుగుణంగానే శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆశయాలు అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి పట్ల వారి ఆలోచనలకు అనుగుణంగా తాను ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు కేటాయించి అన్ని విధాల మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ,గతంలో ఈ ప్రాంతాన్ని వ్యవసాయరంగ ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఉచితంగా బోర్లు మోటార్లు మంజూరు చేసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించిందని ఐటీడీఏ ద్వారా ఈ గిరిజన గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించబోతున్నామని తెలియజేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు .అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని గతంలో ఈ గిరిజన గ్రామాలలో




పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి స్థానికంగా ఉన్న సమస్యలు గుర్తించి, గెలిచిన వెంటనే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలకు అందించటం జరుగుతుందని, గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, దానికి అనుగుణంగానే ఈ గ్రామాలకు రహదారులు వంతెనలు వ్యవసాయరంగా అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సారధ్యంలో అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలలో ముందుండాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంజూరైన టెంట్ హౌస్, డీజే సిస్టం, తేనెటీగల పెంపకం యూనిట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఐటీడీఏ పీవో బి రాహుల్ ,ఆర్డీవో బి మధు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివిధ శాఖల ముఖ్య అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేయాలి

**పెదపారుపూడి ఉప ఎండివో వంగా శ్రీనివాస్**

గుడివాడ ఏప్రిల్ 29 ( అజయ్ నారగాని భేటీ శుభోదయ ): మే నెల 2 వ తేదీన జరుగబోవు గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి అమరావతి పర్యటన ను సమిష్టి కృషి తో విజయవంతం చెయ్యాలని పెదపారుపూడి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంగా శ్రీనివాస్ కోరారు. ప్రధాని అమరావతి పర్యటన ను పురస్కరించుకొని మండలంలో ముందస్తు ప్రణాళిక.. తదనుగుణంగా ఆచరణ కొరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో మండలం లోని పంచాయతీ కార్యదర్శులు, విఓఏలు మరియు క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి వారి పర్యటన లో ప్రజలు పాల్గొను నిమిత్తం మండలానికి 10 బస్సులు కేటాయించడం జరిగిందని




కేటాయించిన బస్సులు ఆయా గ్రామాల్లో ఉదయం 9 గంటలకల్లా బయలుదేరి వెంట్ర ప్రగడ చేరుకోవాలని అన్నారు. అక్కడి నుండి అన్ని బస్సులు బయలు దేరి అమరావతి కి వెళ్లాలని అన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం బస్సులలోనే అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామ స్థాయిలో అన్ని శాఖల ఉద్యోగులు సమన్వయముతో పనిచేసి.. ప్రజలకు ఎట్టి అసౌకర్యం లేకుండా తీసుకెళ్లి తీసుకుని రావాలని అన్నారు. ఈ మొత్తం కార్యక్రమంకి ప్రతి గ్రామంలోనూ ఆ పంచాయతీ కార్యదర్శి బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఏపీఎం వెలుగు మహంకాళి రావు, ఎంప్లైరేగ్స్ టిఏ రంగారావు, మండలం లోని అందరు పంచాయతీ కార్యదర్శులు, విఓఏ లు, ఎఫ్. ఏ లు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్ధినికి నగదు ప్రోత్సాహకం

### అభినందించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

విజయవాడ ఏప్రిల్ 29 ( అజయ్ నారగాని నేటి శుభోదయ): 2024-25 విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్ధినికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నగదు ప్రోత్సాహం అభినందించారు. మంగళవారం కొండపల్లిలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో టెన్త్ చదివిన దేవరకొండ జ్యోత్స్న 581 మార్కులు సాధించి ఇబ్రహీంపట్నం మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇబ్రహీంపట్నంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు విద్యార్ధిని, ఆమె తల్లిదండ్రులు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు విద్యార్ధినిని అభినందిస్తూ పదో తరగతిలోనే కాకుండా ఇంటర్మీడియట్లో కూడా మంచి మార్కులు సాధించాలని అన్నారు. అత్యధికంగా మార్కులు సాధించిన జ్యోత్స్నకు రూ.15 వేలను అందించారు. ఉన్నత చదువులకు కూడా తన సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఎంపీ శివనాథ్ (చిన్ని), అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తదితరులు ఉన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్.

### సర్టిఫికెట్లు అప్లోడ్ చేయడం తప్పనిసరి కాదు... మంత్రి నారా లోకేశ్.



విజయవాడ ఏప్రిల్ 29(**నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని డీఎస్సీ అభ్యర్థులకు సర్టిఫికెట్ అప్లోడ్ చేయడంలో సమస్యలు ఎదురవుతుండటంతో ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. సర్టిఫికెట్లు అప్లోడ్ చేయడం తప్పనిసరి కాదని మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. అయితే వెరిఫికేషన్ సమయంలో ఒరిజినల్స్ సమర్పించాలని పేర్కొన్నారు. మొత్తం 16,347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజవ్వగా మే 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశముందన్నారు.పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు జరగనున్నాయని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నూతన కార్యవర్గం

### శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డోల శంకర్ రావు, డా.తిత్తి ప్రవీణ్ కుమార్.



శ్రీకాకుళం ఏప్రిల్ 29 (అజయ్ నారగాని నేటి శుభోదయ): శ్రీకాకుళం జిల్లా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) జర్నలిస్టు మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గొండు శంకర్, తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు పాల్గొనగా రాష్ట్ర నాయకులు, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, ఐజేయు రాష్ట్ర నాయకులు సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. ఇందులో భాగంగా అధ్యక్షులుగా డోల శంకర్రావు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా డా.తిత్తి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ముగ్గురిని ఎన్నుకో గా అందులో పేడాడ హేమ సుందర్, అరసాడ దిలీప్, చల్లా గణపతి, బెహరా షణ్ముఖరావు లు ఎన్నికయ్యారు. అదేవిధంగా సహాయ కార్యదర్శులుగా అద్దంకి సురేష్, బొడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆర్ వి పట్నాయక్ ను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కోశాధికారిగా ఆకుల మాధవను ఎంపిక చేయగా ఇంకా సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా గొండు జనార్ధన్, జగదీష్ ఏ, టి గోవింద్, దవల కిరణ్, అనుపాల మోహన్, పిట్ట మోహన్, కొంగరపు చిన్నవాడు, చింతాడ బాలకృష్ణ, బి శ్రీనివాస్, జామి శ్రీనివాస్, కే సత్యనారాయణ, ఏ ఉమామహేశ్వరరావు, పి కృష్ణమోహన్, బి యోగేశ్వరరావు (టెక్కలి), పి రామ్మోహన్ (నరసన్నపేట) సభ్యులుగా ఎన్నుకోగా.. ఇక మీడియా సెల్ లీగల్ అడ్వైజర్గా గుండబాల మోహన్ తో పాటు ఎస్సీ,ఎస్టీ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్ మీడియం ఫెడరేషన్ అనుబంధ సంస్థ) ను కూడా ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా ఎస్సీ సెల్ మీడియా అధ్యక్షుడిగా వి రాము, కార్యదర్శిగా బలగా మోహన్, కోశాధికారిగా ఎం బాలకృష్ణ ఈ కార్యవర్గం అంతటికీ గౌరవ అధ్యక్షుడిగా డా.డోల అప్పన్న, గౌరవ సలహాదారుడిగా ఓంపురి రమేష్ ను నియమించడం జరిగింది.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మూతబడిన రెండు బార్ల కేటాయింపు ఖరారు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






ఖమ్మం,(**నేటి శుభోదయ**): లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన రెండు బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు.






బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి



గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్రలో భాగంగా తిరగలదిన్నె గ్రామస్తులతో సమావేశమైన ఎస్సై కిషోర్ బాబు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమం లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ , కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ ల ఆదేశాలతో పామూరు మండలం తిరగలదిన్నె లో ఎస్ ఐ టి కిషోర్ బాబు పల్లె నిద్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ మద్యం వ్యాపారాలు, క్రికెట్ బెట్టింగ్స్ లాంటి వ్యవహారాలు ఎవరైనా కొనసాగిస్తే తమ దృష్టికి తేవాలని ఆయన సూచించారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో పామూరు పోలీసులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు మీ గ్రామాల్లో సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పామూరు పోలీసులు సమస్య విన్న వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం మంచి పరిణామం వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నేత ఆవుల రవణమ్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదు

### దేశానికి మతసామరస్యం ఎంతో అవసరం
### దేశంలో మత కల్లోలాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.
### ఉగ్రదాడి లో మృతిచెందిన జనసేన క్రియాశీలక సభ్యులు మధుసూధన్ కుటుంబానికి పార్టీ తరపున రూ. 50లక్షల ఆర్థిక సహాయం.
### ఏ. పి.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




విజయవాడ ఏప్రిల్ 29 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదని, దేశానికి మతసామరస్యం ఎంతో అవసరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతక ముందు పెహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన జనసేనపార్టీ క్రియాశీలక కార్యకర్త మధుసూధన్ చిత్రపటానికి పార్టీ నేతలు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తెహల్గాం తీవ్రవాదుల కాల్పుల్లో చనిపోయిన 26 మందిలో జనసేన క్రియాశీలక కార్యకర్త మేడిశెట్టి మధుసూదన్ కూడా ఒకరన్నారు. కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల తూటాలు పేలితే దాని ప్రకంపనలు మాత్రం భారతదేశం అంతా పాకిందన్నారు. ఉగ్రవాదులు షికారుకు వచ్చినట్లు వచ్చి 26మందిని వేటాడి క్రూరంగా చంపేసి వెళ్లిపోయారని, మధుసూదన్ తలలో 40 బుల్లెట్లు దింపారంటే ఉగ్రవాదులు ఎంత దారుణంగా, క్రూరంగా వ్యవహరించారో అర్థమవుతుందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదని, వారిని తీసివేయాలన్నారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన 26 మందిలో ఒకే ఒక్క ముస్లిం ఉన్నాడన్నారు. ఉగ్రవాదులు టార్గెట్ చేసి హిందువులను కాల్చివేశారని, హిందువుగా పుట్టడం వారు చేసుకున్న పాపమా అని ప్రశ్నించారు. దేశానికి సహనం ఎక్కువైందని, అతిసహనం కూడా మంచిది కాదన్నారు. ఎందుకు మౌనంగా ఉండాలని సమాజంపై ప్రతి ఒక్కరూ నిరంతర పహారా కలిగి బాధ్యతగా ఉండాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కోవడం ఎంతో ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. మన ఆలోచన విధానం జాతీయవాదం అని, దేశంలో యుద్ధ పరిస్థితులు రావచ్చు రాకపోవచ్చునన్నారు. దేశంలోని కొందరు సెక్యులర్ వాదులు ఉగ్రవాదులు మతం అడిగి చంపలేదని చెబుతున్నారని, ఉగ్రదాడిపై వాస్తవాన్ని వాస్తవంగా చెప్పాలని, అంతేగానీ సన్నాయి నొక్కులు నొక్క వద్దని హితవుపలికారు. భారతదేశంలో కూర్చుని పాకిస్తాన్ ను ప్రేమిస్తున్నారని, పాకిస్తాన్ పై అంత ప్రేమ ఉంటే కాంగ్రెస్ నాయకులు పాకిస్తాన్ కు వెళ్లిపోవచ్చునన్నారు. పాకిస్తాన్ ఇస్లామిక్ నేషన్ అయితే ఇండియా హిందూ దేశమన్నారు. ఇండియాలో ఎంతోమంది ముస్లిం నాయకులు, ముస్లింలు ఉన్నారని, ఏ రోజు వారిపై వివక్షత చూపించలేదన్నారు. అలాగే ముస్లింలకు ఏదైనా సమస్య వస్తే తామే గొంతుక అవుతామన్నారు. ఉగ్రవాదులు మత ప్రాతిపదికన చంపడం సహించలేమన్నారు. ఉగ్రవాదులకు తాను ఒకటే చెబుతున్నానని... ఇదివరకు భారతదేశం కాదని, సరికొత్త భారతదేశం అన్నారు. మీ ఇష్టానికి వచ్చి కాల్చివేస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. అన్నింటికీ సిద్ధపడే తాము రాజకీయాల్లోకి వచ్చామన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు మధుసూదన్ కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. పార్టీ తరపున ఆయన కుటుంబానికి రూ.50లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ లు కొణిదెల నాగబాబు, పిడుగు హరి ప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు తో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# పాత మిట్టపల్లి లో విషాదం

### గ్యాస్ సిలిండర్ లీక్ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి నలుగురికి తీవ్ర గాయాలు శోక సద్రంలో గ్రామస్తులు

ఖమ్మం, తల్లాడ, (**నేటి శుభోదయ**): మండల కేంద్రంలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ వినోద్ అనే వ్యక్తి తన నివాస గృహం లో సోమవారం రాత్రి వంటగ్యాస్ అయిపోవడంతో కొత్త సిలిండర్కు రెగ్యులేటర్ను అమర్చగా,అది సక్రమంగా అమరకపోవడంతో గ్యాస్ లీకేజీ అయిందని తెలిపారు.గ్యాస్ లీకేజ్ అయిన విషయాన్ని గమనించకపోవడం, గ్యాస్ పరిసర ప్రాంతంలో వ్యాపించడంతో ఆ ప్రాంతంలో వాటర్ హీటర్ నడుస్తుండటం,కట్టెల పోయి రగులుతుండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగతో ఇంటిని అలుముకున్నాయని తెలిపారు.అదే సమయంలో ఇంటిలో వినోద్ పాటుఅతని పిల్లలు తరుణ్,వరుణ్,వినోద్ చెల్లెలు పిల్లలు ప్రిన్సీ,లింసీ తల్లి సుశీల ఇంట్లోనే ఉండటంతో మంటల్లో చిక్కుకొని గాయాలు పాలయ్యారని తెలిపారు.వెంటనే గమనించిన స్థానికులు, హమాలీలు గోనెబస్తాలతో మంటలను అదుపుచేసి గాయపడ్డ వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తరుణ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతూ తరుణ్ (8) మృతి చెందాడని,ఖమ్మం లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ వినోద్ తల్లి సుశీల (70) కూడా మరణించింది



అన్నారు.కాలిన గాయాలతో కొట్టుమిట్టాడుతున్న మిగిలిన వారిని సైతం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాల్సిందిగా వైద్యులు సూచించినట్లు సమాచారం.

#### కన్నీరు తెప్పించిన చిన్నారుల ఆర్తనాదాలు

వేసవి సెలవులలో ఇంటికి వచ్చిన మేనత్త పిల్లలతో కలిసి పగలంతా ఆడి,పాడి సాయంత్రం వేళ స్నానం చేసి ఇంట్లోకి అడుగు పెట్టిన వెంటనే ఏమైందో అర్థం కాని స్థితిలో,ఇంట్లో అల్లుకున్న పొగలో, చెలరేగుతున్న మంటలలో చిక్కుకొని,స్థానికుల సహకారంతో బిక్కు బిక్కు మంటూ భయపడుతూ కాలిన గాయాలతో చిన్నారులు చేసిన ఆర్తనాదాలు చూసి సంఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు సాయం చేయాలని ఉన్న ఏమి చేయలేని స్థితిలో అభం శుభం



తెలియని ఈ చిన్నారులకు ఎందుకీ ఈ కష్టం కలిగించావు దేవుడా అని కన్నీరు మున్నీరుగా విలపించారు.

#### చేయి చేయి కలుపుదాం, మిగిలిన ప్రాణాలను కాపాడుకుందాం

గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి చెలరేగిన మంటల్లో చిక్కుకొని ఇద్దరు మృతి చెందగా మిగిలిన నలుగురు కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా వారికైనా మెరుగైన వైద్యం అందించి కనీసం వారి ప్రాణాలైనా కాపాడుకుందామని గ్రామస్తులు చేయి చేయి కలిపి దాతల సహాయ సహకారాల కోసం ప్రయత్నం చేస్తున్నారు.

## మోపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గిడ్డయ్య యాదవ్ ఎన్నిక

### గిడ్డయ్య యాదవ్ ను అభినందించిన పువ్వాడి, చుంచు, సయ్యద్, అడుసు మల్లి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): రాజకీయంగా ఎంతో ఘన చరిత్ర కలిగిన పామూరు మండలం మోపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మోరబోయిన గిడ్డయ్య యాదవ్ ను గ్రామస్తులు ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గిడ్డయ్య ను అభినందించి సన్మానించిన పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, టిడిపి జిల్లా నాయకులు సయ్యద్ అమీర్ బాబు, సీనియర్ టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి. ఈ సందర్భంగా పువ్వాడి మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు, పార్టీ అభివృద్ధికి మోరబోయిన కుటుంబం ఎంతో కాలం నుంచి కృషి చేసిందని అభినందించారు. భవిష్యత్తులో కూడా స్థానిక సంస్థల్లో టిడిపి భారీ విజయాలు నమోదు చేయాలని ఆయన సూచించారు

## కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన

### ఎం వెంకటేశ్వరరావు, ఎల్ బ్రహ్మయ్య



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో జరుగుతున్న కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి స్థానికులకు



అధికారులకు పలు సూచనలు చేసిన ప్రకాశం జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పామూరు ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు కే టి వి నరసింహారావు, జూనియర్ సహాయకురాలు ఎం స్రవంతి, టైపిస్ట్ ఏవీఎల్ సుచరిత తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ దద్దాల



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి పామూరు): కనిగిరి టౌన్ బీసీ కాలని వైఎస్ఆర్సీపీ యూత్ అధ్యక్షులు షేక్ ఖాజా మొహిద్దిన్ వివాహ వేడుకలో కనిగిరి వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కౌన్సిలర్ రామనబోయిన శ్రీను ప్రశాంతి, ఆవుల భాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, గోబ్బిల్ల శ్రీను, శైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలిచెర్ల రహీం .నర్సింగ్ నరసింహ, ఈర్ల శ్రీను, ఇండ్లా శ్రీకాంత్, నాగమణి, షకీలా, సుస్మిత, నర్సింగ్ లక్ష్మయ్య, తోక బ్రమ్మయ్య, మోటు. పుట్టా,నాగబాబు కంటూ చిన పుల్లయ్య, ముత్తముల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### సీడీపీఓ పి సరోజిని - ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): బాల్య వివాహాలు నిర్వహించిన అందుకు ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవు అని సీడి పీఓ పి సరోజిని , ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య హెచ్చరించినారు. మంగళవారం ఇనిమెర్ల గ్రామంలో స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో కిషోర బాలికలు అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా సిడిపిఓ పి సరోజిని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య లు మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహాలపై కఠిన చట్టాలు తీసుకొని వచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు .అమ్మాయి కనీస వయసు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని లేనిచో కఠిన నిబంధన ఉందని దానిని





అతిక్రమించి తెలిసి తెలియని వయసులో పిల్లలకి వివాహాలు జరిపి వారి జీవితాలు నాశనం చేయవద్దని కోరారు. చిన్న వయసులో బాల్య వివాహాలు జరపడం వల్ల ఆరోగ్యరీత్యా పుట్టే బిడ్డ ఎదుగుదల లేక ప్రాణాపాయ స్థితికి చేరుకుంటారని తెలిపారు. మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వస్తే పోలీసులకి గాని ,ఐసిడిఎస్ వారికి గాని, స్వచ్ఛంద సంస్థలకు గాని, 1098 హెల్ప్ లైన్ కి తెలియజేయాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 2 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష మరియు ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, అంగన్వాడి కార్యకర్త లు , కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు

## శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి.....!

### సిఐ నాగరాజుకి స్వాగతం పలికిన సిపిఐఎం బృందం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ): భద్రాచలం పట్టణ లోని శివారు కాలనీలలో రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ నిఘా పెంచాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు. మంగళవారం భద్రాచలం పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ను సిపిఐఎం భద్రాచలం పట్టణ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాలంగా పట్టణ వ్యాప్తంగా శివారి కాలనీలలో రాత్రి సమయాలలో దొంగతనాలు పెరిగిపోతున్నాయని అన్నారు. అంతేకాకుండా యువకులు మత్తు పానీయాలకు అలవాటు పడి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతోపాటు నిఘాను కూడా పెంచాలని సూచించారు. ప్రత్యేకించి మహిళలు యువతులకు రక్షణ పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నీ స్నేహం మరువలేనిది

## నీ జ్ఞాపకాలతో మిగిల్చిపోయావా - తల్లడిల్లి పోతున్న కుటుంబ సభ్యులు




**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా కారంపూడి మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం లో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించిన వద్దుల వెంకటేశ్వర్లు అలియాస్ పెద్దబ్బాయి చేసిన సేవలు మరువ లేని ఆయన పరిచయం మరుపు రానిది మంచితనం ప్రతిక్షణం గుర్తొస్తూనే ఉంటుంది ఇప్పటికీ ఈ లోకాన్ని వదిలి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా నీ జ్ఞాపకాలు ఇంకా మరువలేకున్నాం నీవు లేని లోటు మాకు ఇప్పుడు కనిపిస్తుంది నీ పరిచయం నీ మంచితనం నీ చిరునవ్వు నీ పలకరింపు ప్రతి దినం గుర్తుకొస్తున్నాయి కానీ దేవుని దగ్గర ఉన్నావని మమ్మల్ని వదిలి వెళ్లిన దగ్గర నుండి నీ పరిచయం నీ మౌనం నీ జ్ఞాపకాలు ప్రతి క్షణం గుర్తుకొస్తున్నా యి ఆ పరమశివుడి దగ్గర నీవు ఉన్నావని మేము నమ్ముతున్నాం ఇవే మా హృదయపూర్వక ఇవే మా ఘన నివాళి



# మొబిలిటీ వ్యాలీ పార్క్ భూమి పూజలో మంత్రి శ్రీధర్ బాబు

## ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలు ఏర్పాటు




మంథని/ వికారాబాద్, ఏప్రిల్ -29(నేటి శుభోదయ దినపత్రిక): తెలంగాణను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. వీటిల్లో ఎంఎస్ఎంఈ పరిశ్రమలను ఏర్పాటు చేసేలా తెలంగాణ యువతను ప్రోత్సహిస్తామన్నారు. రూ.44.3 కోట్లతో టీజీఐఐసీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎనకతల గ్రామంలో అభివృద్ధి చేయనున్న "మొబిలిటీ వ్యాలీ పార్క్" కు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 862 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పార్క్ ద్వారా దాదాపు పదివేల మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా...రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, వాటిని మరింత బలోపేతం చేసేందుకే ప్రత్యేక పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ముందుకొస్తుంటే, కావాలనే కొంత మంది పనిగట్టుకొని మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రగతికి అడ్డంకిగా మారే ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దారపనేని మాధవరావు ఎన్నిక



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో భాగంగా! గ్రామ సర్పంచ్ దారపనేని కొండాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో! గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడిగా దారపనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శి చెనికల ప్రభాకర్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ రావు,యమ్.పి.టి.సి సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ అమీర్ బాబు,మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య,టిడిపి యూనిట్ ఇంఛార్జ్‌స్ ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు, కంబాలదిన్నె గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షుడు మన్నం రమణయ్య, స్థానిక టిడిపి నాయకులు దేవరకొండ చెన్నకేశవులు, దండె వెంకటేశ్వర్లు, దారపనేని కామేశ్వరరావు, గడ్డం రాజేంద్ర,తిరివిధి వెంకటస్వామి, తిరువీది కృష్ణమూర్తి, మానం వెంగళరావు, అద్దంకి పణికుమార్,తాత పూడి జాన్, తదితరులు హాజరయ్యారు.



# ప్రజాసేవకే అంకితమైన విజయకుమార్ కి గౌరవ డాక్టరేట్



అవనిగడ్డ ఏప్రిల్ 29 (అజయ్ నారగాని నేటి శుభోదయ ): గ్రామభివృద్దే ధ్యేయంగా నిత్యం ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కారానికి కృషి చేసే పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్కు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.మంగళవారం పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు అభినందించారు సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి , సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. విజయకుమార్ నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలే తన సమస్యగా భావించి పరిష్కారానికి నడుంబిగించే వ్యక్తిగా ఉన్నారని అటువంటి వ్యక్తికి గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది సర్పంచ్ విజయకుమార్ ను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.అనిత,ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు...



# నూతననంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనంనకు ప్రారభోత్సవం లో ఎమ్మెల్యే



నార్సింగి ప్రతినిధి. ఏఫ్రిల్ 29(నేటి శుభోదయ): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో రూ.2 కోట్ల 93 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనంనకు ప్రారభోత్సవం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.అందరికి ఉపయోగ పడేలా 500 గజాల స్థలంలో భవనం నిర్మిచడం జరిగిదని. ఆయన తెలిపారు. కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ చేర్మెన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ చెర్మెన్ తలారి మల్లేష్ ,పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్,మున్సిపాలిటీ మాజీ వైస్ చేర్మెన్ వెంకటేష్ యాదవ్,ఖానాపూర్ మాజీ సర్పంచ్ నర్సింహా, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు ఉన్నారు.



# విశాకా ఇండస్ట్రీస్ ఆటమ్ సోలార్ రూఫ్ , ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు ఆటమ్ ఈ-బైక్లను ప్రారంబించిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

(చేరాల రవీందర్,మంథని ఆర్సీ ఇంచార్జ్)

మంథని /రాయ్‌బరేలీ,ఏప్రిల్-29 ( నేటి శుభోదయ దినపత్రిక): పునరుత్పాదక ఇంధన రంగాన్ని పురోగమింపజేసే దిశగా, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మంగళవారం రాయ్‌బరేలీలో విశాకా ఇండస్ట్రీస్ రూపొందించిన ఆటమ్ సోలార్ రూఫ్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని మరియు గ్రీన్ మోబిలిటీ పరిష్కారాలను వేగవంతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు.ఈ ప్రారంభ వేడుకలో, ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు, ఆటమ్ ఈ-బైక్లను కూడా ప్రారంభించారు. ఈ ఆవిష్కారాలు విశాకా ఇండస్ట్రీస్ యొక్క పర్యావరణ అనుకూలమైన, ఆవిష్కరణాత్మక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్, ,గడ్డం సరోజన కారెస్పాండెంట్, డా. బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థలు, గడ్డం వంశీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు,విశాకా ఇండస్ట్రీస్ %జీవీణ% తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.... పునరుత్పాదక ఇంధన వనరులు భవిష్యత్తు తరాల కోసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భారత్ ను గ్రీన్ ఎనర్జీ మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఆటమ్ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రశంసించారు.ఆటమ్ సోలార్ రూఫ్ ప్రత్యేకత ఒకే సారి నాణ్యమైన రూఫింగ్ మెటీరియల్‌తో పాటు సౌరశక్తిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు వీటి ఆధారంగా స్వయం సమృద్ధి సాధించగలిగే పునరుత్పాదక విద్యుత్తును వినియోగ దారులకు అందిస్తాయి, దీనివల్ల విద్యుత్తు పై ఆధారపడకుండా, స్వచ్ఛమైన శక్తిని అందించవచ్చు.విశాకా ఇండస్ట్రీస్ తన ఆటమ్ శ్రేణి ఉత్పత్తుల ద్వారా పర్యావరణానికి మిత్రమైన పరిష్కారాలను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉంది.విశాకా ఇండస్ట్రీస్ భారతదేశంలో అగ్రగామి నిర్మాణ ఉత్పత్తుల సంస్థగా పేరు గడించింది. నూతన ఆవిష్కరణలు, నాణ్యతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణను సంస్థ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. ఆటమ్ విభాగం ద్వారా సంస్థ సౌర శక్తి మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాలలో ప్రాధాన్యత కలిగిన పరిష్కారాలను అందిస్తోంది.అని ఆశ భావం వ్యక్తం చేసారు.



# మే 2న జరగబోయే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మహాసభను జయప్రదం చేయండి

## గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 29,( నేటి శు భోదయ): భద్రాచల పట్టణంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశం ఆ సంఘం భద్రాచలం మండల అధ్యక్షులు కాట సత్యం అధ్యక్షతన నిర్వహించారు.. మంగళవారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశమున కు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ( బి వి ఆర్) వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం, ఆ సంఘం వ్యవస్థాపకులు బి.వి.ఆర్ మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య స్థాపన కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు అమోఘమని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి రావు కొనియాడారు.. వచ్చే నెల మే 2న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఏరియా ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యందు నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ కు ప్రతి మండలం నుండి గ్రామీణ వైద్యులు తరలి రావాలని, సభను జయప్రదం చేయాలని, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు అయన పిలుపునిచ్చారు.. పాల్వంచ కేంద్రంగా జరగనున్న మహాసభలో రానున్న రోజుల్లో ఆర్ఎంపీ, పి ఎం పి వ్యవస్థ ఎలా ఉండబోతుంది...ఎలా ఉండాలి... గ్రామీణ వైద్యుల వృత్తి భద్రత కోసం ఏమి చేయాలి.. ఏం చేస్తే ప్రభుత్వాలు ఆర్ఎంపీ వ్యవస్థకు గుర్తింపు కల్పిస్తాయి, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే మనం ఏం చేయాలి..అనే ప లు తీర్మానాలతో ఈ మహాసభ కొనసాగుతుంది. ఇట్టి మహాసభకు ఆ సంఘం రాష్ట్ర నాయకులు, పెద్దలు, ప్రముఖులు, ప్రసంగిస్తారని తెలిపారు.. గత 35 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల కు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్ఎంపీల, పీఎంపీల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా , ప్రభుత్వ ఎం ఎస్ జివో నెంబర్ ,428 ద్వారా ఆర్ఎంపి పి ఎంపీలకు పారామెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగులు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.. తర్వాత ప్రభుత్వాలు మమల్ని పట్టించుకోలేదని అరబిపి ఎంపీలకు ప్రభుత్వాలు గుర్తింపు ఇచ్చే అంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటు లో ఉండి రాత్రి పగలనకా వైద్య సేవలు అందిస్తు సమాజ ఆరోగ్య స్థాపన కోసం కృషి చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు..యే ప్రభుత్వము అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వల దృష్టికి గ్రామీణ వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకువెళు _న్నామని, గత 35 సంవత్సరాలుగా ఆర్ ఎం పి, పి ఎంపీ లను ప్రభుత్వాలు గుర్తించాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ప్రభుత్వాలు గుర్తింపు కల్పించాలని కోరుతున్నామన్నారు.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని, నిలసిపోయిన పారా మెడికల్ ట్రైనింగ్ కేంద్రాలు తిరిగి ప్రారంభించాలని, పా రా మెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసిన ఆర్ఎంపి,,పీ ఎంపీలకు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఎన్,ఎం సి,టీఎంసీ అధికారులు ఆర్ ఎం పీ, పి ఎంపీల పై దాడులు నిర్వహించకుండ ప్రభుత్వం సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన బ్రోచర్లను వస్తున్నా అవస్థాపకులు బివిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, సత్యం కాట, ప్రధాన కార్యదర్శి ఆర్, వెంకటేశ్వర్లు (వెంకట్ ) రమేష్, కే రమేష్, మేరీ, మోహన్ రావు, ఏ, మధు,మధుమోహన్, కే, మోహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు..



# లింగ నిర్ధారణ పరీక్షలకు పూనుకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవు

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి కళావతి బాయి

ఖమ్మం, **(నేటి శుభోదయ):** లింగ నిర్ధారణ పరీక్షలకు పూనుకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి కళావతి బాయి పేర్కొన్నారు. మంగళవారం"పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి మీటింగ్ " కమిటీ చైర్మన్ డా. బి. కళావతి బాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ లోగల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో "పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి మీటింగ్ " ను కమిటీ చైర్మన్ డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలోనిర్వహించారు.సమావేశంలో ఆడపిల్లల నిష్పత్తి, భ్రూణ హత్యలు, స్కానింగ్ చేస్తున్న ప్రైవేట్, ప్రభుత్వ ఆసుత్రుత్రుల రిజిస్ట్రేషన్, రినివల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్, స్కానింగ్ చేస్తున్న డాక్టర్లు క్వాలిఫైడ్ అవునా, కాదా? ఫామ్ ఎఫ్, ఫామ్ జి ల వెరిఫికేషన్ లతో పాటు స్కానింగ్ ఎందుకు చేస్తున్నారు, ఎన్నిసార్లు చేస్తున్నారు అనే అంశాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోను భ్రూణ హత్యలు జరగడానికి వీలు లేదని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేసే సెంటర్లను వెంటనే తగిన ఆధారాలతో సీజ్ చేస్తామని, ఎంతటి వారైనా ఊరుకునేది లేదని, జిల్లాలో 0-5 వయస్సు గల ఆడపిల్లల నిష్పత్తి చాలా ఘోరంగా వుందని, ఆడ మగ ఇద్దరూ సమానమే నని, ఇద్దర్ని సమానంగా పెంచి పోషించి మంచిగా చదివించాలని, ఆడపిల్లలు సమాజంలో ప్రేమను పంచే దయామయులని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే సర్వం కోల్పోయినట్లే నని, ఆడపిల్లల్ని కాపాడే విషయంలో డాక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలని, మొదటి కాన్పులో ఆడపిల్ల పుట్టిన తల్లితండ్రులకు మంచి కౌన్సిలింగ్ ఇచ్చి రెండవ కాన్పులో ఎవరు పుట్టినా మానసికంగా ఆందోళన చెందకుండా వారికి అవగాహన కల్పించాలని, గర్భంతో వున్న ప్రతి స్త్రీ ఆడపిల్లకు జన్మనివ్వడం గర్వంగా భావించాలని, జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆడపిల్ల పుడితే ' బంగారు తల్లి జన్మించిందని ' ఆ ఇంటికి కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి సంబరాలు చేస్తున్నారని, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని, లింగనిర్ధారణ చేస్తున్న, అబార్షన్లు చేస్తున్న సెంటర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టి నిరంతరం నిఘా పెంచి చట్టం ద్వారా శిక్షలు పడేలా చేస్తామని, సేవ్ గర్ల్ చైల్డ్ స్లైడ్స్ ను సినిమా హాల్స్ లో ప్రదర్శించాలని, జిల్లాలో ప్రముఖ కూడళ్లలో సేవ్ గర్ల్ చైల్డ్ హోర్డింగ్స్ ను ఏర్పాటు చేయాలనీ, మొబైల్ స్కానింగ్ సెంటర్లను జిల్లాలో నిషేదించామని, ఎవరైనా మొబైల్ స్కానింగ్ మెషిండ్లతో కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలనీ, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని, సమాజంలో ఆడపిల్లలు పుట్టడానికి, పెరగడానికి, చదువుకోడానికి, వారికి రక్షణ కల్పించడానికి ప్రభత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నదని, అధికారులు ప్రజల భాగస్వామ్యం కోరుతున్నారని, గ్రామాల్లో ప్రథమ చికిత్స చేస్తున్నవారు పి.సి.పి.ఎన్.డి.టి. చట్టవ్యతిరేక పనులు చేసినట్లైతే కఠినంగా శిక్షించబడుతారని, ఆడపిల్లల శాతం పెరగడానికి అందరం ప్రతిజ్ఞ చేద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి చైర్మన్ డా. కళావతి బాయి తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ, ప్రోగ్రాం అధికారి డా. సైదులు,గైనకాలజిస్ట్, హెచ్.ఓ.డి. డా. యామిని, జాగృతి ఎన్.జి.వో. ఇంచార్జి కుమిదిని,డెమో వి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# ఆందోళనలు ఉధృతం చేస్తాం

## పార్ట్ టైమ్ కాంటాక్ట్ అభ్యర్థులకు పిలుపు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రభుత్వం దొడ్డి దారిన తెచ్చిన జీవో నెంబర్ 21 ని ఉపసంహరించుకునే అంతవరకు తమ ఆందోళనలు నిలువరించేది లేదని మరింత ఉధృతం చేస్తామని స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల కాంట్రాక్ట్, పిలుపునిచ్చారు. చేపట్టిన నిరవధిక నిరసన దీక్ష మంగళవారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న అధ్యాపకులు టి.గోపి, ఎం శ్యాంబాబు, ఎ వీరన్నలు మాట్లాడుతూ ఏళ్ల తరబడి విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించకుండా జీవో నెంబర్ 21 తెచ్చి తమ జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చిందన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులకు పే స్కేల్, హెచ్ఆర్ఏ, డిఏ, మూడు ఇంక్రిమెంట్లు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తమకు మద్దతుగా నిలిచి పోరాడుతున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్ గ్రేడ్ చేయాలన్నారు. చలో హైదరాబాద్ లో భాగంగా సెక్రెటరీయేట్ ముట్టించిని విజయవంతం చేశామన్నారు. ప్రజాప్రతినిధులు, పాలకులును కలిసి విన్నవించి నట్లు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు.



ఈ దీక్షలో డాక్టర్ పేరెల్లి కోటి, డాక్టర్ ఎన్ రవిబాబు, వీరాంజనేయులు, జగ్జీవన్ రావు, పి శ్రీనివాస్, వి లక్ష్మీ హరిత, జి రమ, నరసింహ నాయక్ పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# ఇంటి వద్ద కే సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులు

**నేరుగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్,కళ్యాణలక్ష్మి చెక్కులు**

**676 సీఎంఆర్ఎఫ్,21 కల్యాణ లక్ష్మి చెక్కులు**

**మంత్రి సహాయకులు ఆకుల చంద్రశేఖర్**



మంథని, ఏప్రిల్-29 (నేటిశుభోదయ దినపత్రిక): పెద్దపల్లిజిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో



676 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 21 కల్యాణ లక్ష్మి చెక్కులను గత వారం రోజులు ప్రతి గ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి, క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నేరుగా చెక్కులు అందజేయడం జరిగింది. కళ్యాణ లక్ష్మి రామగిరి 4, ముత్తారం 4, కమాన్ పూర్ 7, మంథని 6 సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేపించిన మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు. మంగళవారం మంథని, రామగిరి, ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను వారి గ్రామం వద్దకే వచ్చి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వ్యక్తిగత ప్రభుత్వ సహాయకులు ఆకుల చంద్ర శేఖర్ నేరుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. 676 సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు, 21 కల్యాణ లక్ష్మి చెక్కులకు 2 కోట్ల 75 లక్షల 10 వేల రూపాయల చెక్కులను మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు చెక్కుల పంపిణి సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఆల్ ఇండియా వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు అమలు చేయాలి

(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: గోదావరిఖని -30 : సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్జీ 1. డివిజన్ జయం కార్యాలయం



ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ ఎం సి డబ్ల్యు యు (టి ఎన్ టి యు సి) రాష్ట్ర నాయకులు కోటగిరి పాపయ్య లు... మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో సుమారు 35 000 మంది కాంట్రాక్టు కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేనంత పోతున్నారని చట్టబద్ధమైన హక్కులను సౌకర్యాలను అమలు చేయకుండా ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు




పడుతున్నారు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు సింగరేణి యాజమాన్యం వెంటనే పూనుకోవాల నీ డిమాండ్ చేశారు.జేబీసీసీఐ నిర్ణయించిన హై పవర్ కమిటీ వేతనాలను 2013 నుండి అమలు చేయాల్సి ఉండగా సింగరేణి సంస్థ అమలు చేయడం లేదని కోలిండియా పరిధిలోని కొన్ని సంస్థలు జెపిసిసిఐ నిర్ణయించిన ఐ పవర్ కమిటీ వేతనాలను అమలు చేస్తున్నప్పటికీ లాభాలుగా నడుస్తున్న సింగరేణిలో కుంటి సాకులు చూపి అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారు దళిత గిరిజన మైనార్టీ నిరుపేద కాంట్రాక్టు కుటుంబాలు వారి శ్రమకు తగిన వేతనం లభించకపోవడంతో లక్షలాది రూపాయల కష్టార్జితం కోల్పోయి ఇబ్బందులను అనుభవిస్తున్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అందుకు కూడా సింగరేణి యాజమాన్యం పూనుకోవడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నప్పటికీ సింగరేణిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడానికి పూనుకోలేదన్నారు ఈ మేడే సందర్భంగా నైనా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి తాన్తట్టు కార్మికులకు వేతనాలను చట్టబద్ధమైన సౌకర్యాలను అమలు చేసేందుకు పూనుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సుద్దాల కుమారస్వామి, ఈ నరేష్, కొండ్ర మొగిలి,సంగం రాజు చిటికెల రాయలింగు,గోనె సంతోష్, దెబ్బట సతీష్, ఈదునూరి రామకృష్ణ ఐ రాజేశం చింతల శేఖర్, శ్రీనివాస్, విజయ ,లక్ష్మి, నాగమ్మ, భూమమ్మ,పద్మ. పాల్గొన్నారు.

# ఉమ్మడి కల్వచర్లలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు**

( నేటి శుభోదయ)పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి, ఏప్రిల్-30 : జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమం రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా కల్వచర్ల మెయిన్ రోడ్డు నుండి కురుమపల్లె మీదుగా లొంకకేసారం వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ



చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్,




మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగిరి మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా భాగస్వామ్యమై పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీలు ఆరెల్లి దేవక్క కొమరయ్య, కొరుకొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, రామగిరి మండల ఓబిసి అధ్యక్షులు బండారు సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, కొట్టే సందీప్, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, కాటం సత్యం, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, నాయకులు పెద్ది సమ్మయ్య, మట్ట రాజ్ కుమార్, పుల్లెల కొమరయ్యలతోపాటు ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, నాంసాని సందీప్ యాదవ్, చొప్పరి రాజయ్య, రొడ్డ భద్రయ్య, రొడ్డ సంపత్, రేండ్ల కృష్ణమూర్తి, ఆసం రాజు, మేకల మారుతి, బోయిన కొమురయ్య, రాజయ్య, బూడిద రాజేందర్, ఇరుగురాల రమేష్, కొట్టె నాగరాజు, బండి సంపత్, టి. కే.స్వామి, గొట్టెముక్కుల మల్లేష్, దాసరి మనోజ్, ఆర్ల శ్రావణ్, పడాల ప్రసాద్, సూరం లక్ష్మీనారాయణ, గెల్లు పర్వతాలు, మిట్టపల్లి మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి దుర్గానగర్‌లో సీసీ రోడ్డు పనుల పరిశీలించిన కార్పొరేటర్



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏఫ్రిల్ 29(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు మిగిలి ఉన్న సీసీ రోడ్డు పనులను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దుగర్ దుర్గా నగర్ బస్తీలో గల బస్తీలలో పర్యటించిన కార్పొరేటర్ ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేపట్టి చూపిస్తానని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న సిసి రోడ్డు పనులను అధికారులు తక్షణమే నాణ్యత ప్రమాదంతో పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిసి రోడ్డు నిర్మాణంలో ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం ఉండకుండా చూడాలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, బబ్లు, జనార్దన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, కాంట్రాక్టర్ నాయక్, మరియు స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.



# బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడి సెంటర్ - 2 లోగ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్

రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏఫ్రిల్29(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్, శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి సెక్టార్‌లో ఉన్న బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడి సెంటర్ - 2 లో అనిత టీచర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కవిత, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ, పోషన్ ట్రాకర్ రూప, నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ , హేమలత హాజరై, తమ సూచనలతో చిన్నారులను ఆశీర్వదించారు. గ్రాడ్యుయేషన్‌ను ముగించిన ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి, వీరిని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని టీచర్ అనిత పేర్కొన్నారు. చిన్నారుల విద్యారంభానికి ఇదొక ముఖ్యమైన మైలురాయి అని అతిథులు తెలిపారు. సీడీపీఓ కవిత మాట్లాడుతూ... చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతో ప్రముఖమైనది. బాల్యం నుండి విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బలమైన భవిష్యత్తు సాధ్యమవుతుంది. గ్రాడ్యుయేషన్ డే వంటి కార్యక్రమాలు పిల్లల్లో నమ్మకాన్ని పెంపొందించడమే కాదు, తల్లిదండ్రుల్లోనూ విద్యపై



అవగాహన పెంచుతాయి అని తెలిపారు. సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ... ప్రతి బాలుడు విద్యను ప్రారంభించే మొదటి అడుగు అంగన్వాడి కేంద్రం నుంచే మొదలవుతుంది. ఈ కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం, శారీరక-మానసిక అభివృద్ధి కోసం అందించే సేవలు భవిష్యత్ పాఠశాల జీవితం కోసం వారిని సిద్ధం చేస్తాయి. గ్రాడ్యుయేషన్ డే వంటి కార్యక్రమాలు తల్లిదండ్రుల సహకారాన్ని మరింతగా ఆకర్షిస్తాయి అని ఆమె తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ... చిన్నారులకు మంచి విద్యా ప్రాతినిధ్యం కల్పించేందుకు అంగన్వాడి కేంద్రాలు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఈ చిన్నారులు మన భవిష్యత్ పౌరులు. వారిని సమర్థులుగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రగతికి తోడ్పడడం చాలా సంతోషకరం అని అన్నారు. సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ... సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులలో ప్రతిభను వెలికితీసేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయి. అంగన్వాడి కేంద్రాల్లో విద్యతో పాటు సాంస్కృతిక పరంగా ప్రోత్సాహం ఇవ్వడం ప్రశంసనీయం. ఇలాంటి గ్రాడ్యుయేషన్ డేలు వారికి గుణాత్మకంగా అభివృద్ధి చెందే దిశగా మార్గనిర్దేశం చేస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్పీ హేమలత, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, మాధవి, రత్న, సంగీత వివిధ సెంటర్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# గుల్లలమోదలో క్షిపణి కేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధానమంత్రి మోడీ



అవనిగడ్డ ఏప్రిల్ 29 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): మే 2వ తేదీన నాగాయలంక మండలం గుల్లలమోద లో క్షిపణి డీ.ఆర్.డీ. ఓ.) కేంద్రాన్ని ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా గుల్లలమోద వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావులు పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్, ఎస్. పి. లు చర్చించారు.కార్యక్రమం సజావుగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అమరావతిలో పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసే సందర్భంగా గుల్లలమోద క్షిపణి కేంద్రాన్ని పర్చువల్ గా ప్రారంభిస్తారు.

# భూభారతిలో రైతుల సమస్యలకు పరిష్కారం

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**కొత్త చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**భూ భారతి చట్టంపై తలకొండపల్లి లోని దేవకి గార్డెన్లో అవగాహన సదస్సు**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

తలకొండపల్లి(**నేటి శుభోదయ**): భూభారతి చట్టంలో రైతులకు మేలు జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్లో మండల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక చట్ట భూభారతి అవగాహన సదస్సు పై రైతులకు మహిళలకు క్లుప్తంగా వివరించి తెలియజేయడం జరిగింది.ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రజలందరినీ సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ప్రభుత్వం దృఢంగా నిశ్చయంగా పనిచేస్తుందని తెలిపారు.కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులందరూ దీనిపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని,పారదర్శకత జవాబు దారి తనంతో పనిచేసేలా ఈ చట్టం రూపొందించడం జరిగిందని,



ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో ప్రజలందరికీ సులువుగా సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో అన్ని విధాలుగా సంవత్సర కాలం పాటు ముబారక్ చట్టంపై పరిశోధన చేసి ప్రభుత్వం చట్ట రూపం చేయడం జరిగింది. రైతులు తమ భూమిపై ఎలాంటి సమస్యలు ఉన్న భూభారతి చట్టంలో సులువుగా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలందరినీ అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యానికి పథకాలు అమలు చేయడం జరిగింది. అందులో భాగంగానే ప్రభుత్వం చెప్పిన విధంగా ధరణిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం లో ప్రజలందరి సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని,అలాగే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికే ఇస్తామని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మొహమాటం లేకుండా అరులైన వారికే పథకం వచ్చే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు.మండల కేంద్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ





భూములను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, కాపాడాలని, మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో ఉన్న మహిళలు కల్యాణ లక్ష్మి పథకానికి అప్లై చేసుకున్న వారందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగర్జున, ఎంపీడీవో శ్రీకాంత్, ఏవో రేణుక చక్రవర్తి, మండల అధికారులు,పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మండలంలోని రైతులు,సింగల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీసీసీ, డిసిసి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉప సర్పంచ్ లు సింగల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శాసనసభ్యులు తనయుడు గౌతమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



(**నేటి శుభోదయ**): 29 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి పట్టణంలోని టీడీపీ నేతల



ఆధ్వర్యంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ్ రెడ్డికి టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌతమ్ రెడ్డికి టీడీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో పలుచోట్ల కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గాన్ని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, చప్పిడి రాము, మునుగోటి. సత్యం, ఊన్నం. లక్ష్మీనారాయణ , కటికల. బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బొల్లినేడి. కోటేశ్వరరావు గోరంట్ల నాగేశ్వరావు, తుపాకుల. రత్తయ్య, పంగులూరి. లక్ష్మయ్య, గాడిపతి. పూర్ణయ్య, కర్ణం. సైదారావు , బాణావత్. బాలు నాయక్, కాల్వ. పేరయ్య, కాటంరెడ్డి. నాగలక్ష్మి రెడ్డి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ ను కలిసిన కమర్షియల్ టాక్స్ అధికారి



విజయవాడ ఏప్రిల్ 29 ( అజయ్ నారగాని నేటి శుభోదయ): ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ని ఏపీ కమర్షియల్ టాక్సెస్ జీవోస్ అండ్ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వట్టిపల్లి రామస్వామి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగుల సమస్యల గురించి కాసేపు చర్చించటం జరిగిందని, అందుకు గౌరవ మంత్రి కేశవ్ ఉద్యోగస్తులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అమరావతికి ప్రధానమంత్రి మోడీ మే 2న వచ్చే ఏర్పాట్ల హడావుడిలో ఉన్నా ఉద్యోగ సంఘ నాయకులకు సమయం కేటాయించి తమ సమస్యలు తెలిసికున్న మంత్రి కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపు



ఖమ్మం,(నేటి శుభోదయ): దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ చర్యను నిరసిస్తూ మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. మంచికంటి భవన్లో అఖిలపక్ష కార్మిక సంఘాల జిల్లా స్థాయి సంయుక్త సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు -పాల్వంచ కృష్ణ, ఐఎన్టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కె. రాంసింగ్ల హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించి ఏ చట్టాన్ని కార్మికుల పట్ల అభిమానంతోనో, వారి బాధలు గమనించో ఏ ప్రభుత్వం చేయలేదని భారతదేశ కార్మిక వర్గం -అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనక దశాబ్దాల పోరాటం దాగి ఉందన్నారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న



హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాసేందుకు సిద్ధమైందన్నారు. మోడీ యాజమాన్యాల లేదా శ్రమ దోపిడీదారుల పక్షాన పని చేస్తున్నారని కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా ఉన్న చట్టాలను తొలగించి కార్మికులకు పని భద్రత లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. దశాబ్ద కాలంలో -మోడీ ప్రభుత్వం సంఘటిత అసంఘటిత కార్మికుల కొరకు ఖర్చు చేసిన మొత్తం లక్ష కోట్లు కూడా లేదని కాని కార్పొరేట్ సంస్థల కోసం రూ. 16.53 లక్షల కోట్లా రుణాలను మాఫీ చేశారని వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెరిగిన ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాన్ని పెంచాల్సింది పోయి -తగ్గించిందన్నారు. రోజుకు రూ.70లకు కనీస వేతనాన్ని కుదించడం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యగా వారు అభివర్ణించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా జరిగే ఈ సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతునివ్వాలని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా -అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, నరాల నరేష్ నాయుడు (ఐఎన్టియుసి), విష్ణువర్దన్ (సిఐటియు). ఎ. వెంకటరెడ్డి, ఐ. వెంకన్న అధ్యక్షత వహించగా -ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిఐటియు కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, టియుసిఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు నీలం రాజేష్, ఐఎన్టియు నాయకులు గుగులోత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు, అభిమానులు మిత్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపిన/ గంగసాని దంపతులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డి జన్మదిన వేడుకలు బెంగళూరులోని తమ నివాసంలో బంధువులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

**సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు, అభిమానులు**

బెంగళూరులో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్న గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డి లకు పామూరు మండలం నుంచి భారీగా వైసీపీ శ్రేణులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వివిధ మాధ్యమాల ద్వారా, ఫోన్ ద్వారా వందలాది మంది అభిమానులు ఆమె కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**తమకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపిన గంగసాని దంపతులు**

వివిధ మాధ్యమాల ద్వారా తమకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, తమపై పామూరు మండల ప్రజలకున్న అభిమానాన్ని చాటుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గంగసాని దంపతులు అన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలాన్ని భూభారతిలో పొందుపరచాలి

### సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కడ్తాల్(నేటి శుభోదయ): తెలంగాణ ప్రభుత్వం అమలుచేయనున్న భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలవ్యవధిని పొందుపరచాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్.ఎన్ రెడ్డి) అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రం ఎంబీఏ గార్డెన్ లో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరయ్యారు. భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిలకు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ మరియు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు.భూభారతి చట్టంలో గ్రామాల వారీగా ఉన్న చెరువులు,కుంటల యొక్క వివరాలు,వాస్తవిక చెరువుల నక్షలు మరియు ప్రభుత్వ,అసైన్డ్ భూముల యొక్క పూర్తి వివరాలు పొందుపరచాలని కోరారు.ఈ వివరాలను పొందుపరచడంతో గ్రామాలలో భూతగాదాలు అరికట్టవచ్చని అన్నారు.అదేవిధంగా భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తుల యొక్క పరిష్కార సమయాన్ని కూడా అందులో పొందుపరచాలని కోరారు.రెవెన్యూ అధికార వికేంద్రీకరణ జరిగిన సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని కలెక్టర్ కు వివరించినట్లు పేర్కొన్నారు.భూసమస్యల పరిష్కారానికి జీవో నెంబర్ 29,అనుబంధం - %ూా% లో పొందుపరిచిన సమర్ధ అధికారంతో పాటుగా నిర్ణీత కాలవ్యవధిని పొందుపరచాలని కోరినట్లు తెలిపారు.బీదర్ నుండి మహేశ్వరం వరకు నిర్మిస్తున్న నూతన 765 %ఖఎ% హై టెన్షన్ నిర్మాణంతో నష్టపోతున్న రైతులకు ప్రస్తుతం నిర్ణయించిన పరిహారాన్ని పెంచాలని బాధిత రైతులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతుల నష్టపరిహారాన్ని పెంచేందుకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అదరణ కోల్పోతున్న కాంగ్రెస్ : పగడాల నాగరాజు



ఖమ్మం ,(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా అదరణ కోల్పోతున్న నేపథ్యంలో బిఆర్ ఎస్ పై విమర్శలు చేస్తున్నారు అని బిఆర్ ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పేర్కొన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 'నగర కమిటీ' ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నిర్వహించిన టీఆర్ఎస్ బహిరంగ సభ ప్రజల విశేష మద్దతుతో ఘన విజయంగా ముగిసిందని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభకు అడ్డంకులు కలిగించేందుకు కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ పేరుతో ప్రజలను మీటింగ్ కు రాకుండా బెదిరించారని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలు "జై తెలంగాణ" నినాదాలతో ఉత్సాహంగా సభలో పాల్గొన్నారని చెప్పారు. కేసీఆర్ ప్రసంగానికి సభా ప్రాంగణంలో, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కోట్లాది మంది ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక విఫలమై, ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. పువ్వాడ అజయ్ కుమార్ పాలనలో ఖమ్మం నియోజకవర్గానికి భారీగా అభివృద్ధి జరిగిందన్నారు. గత ప్రభుత్వం పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సస్పెన్షన్ బ్రిడ్జి, మున్నేరు కాంక్రీట్ వాల్, రఘునాథపాలెం నుండి బూడిదంపాడు వరకు నాలుగు లైన్ ల రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు తప్ప ఖమ్మానికి మీరు స్వతహాగా తెచ్చిన నిధులుగాని చేసిన పనిగాని ఏమిలేదన్నారు.

### మున్సిపల్ అభివృద్ధి పనులపై ఆగ్రహం

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో డివిజన్ లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రాంట్ చేసిన అభివృద్ధి పనులను నిలిపి వేసిందని, కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్నా ఇంతవరకు డివిజన్ లలో ఒక్క పని కూడ జరగలేదన్నారు. కార్పొరేటర్లు డివిజన్ లలో అభివృద్ధి పనులకోసం రిప్రెజెంటేషన్ ఇచ్చినా ఏ పని కూడా ప్రారంభించ లేదని మండిపడ్డారు. మున్నేరు సీసీ వాల్ నిర్మాణంలో భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా దేనికి పనికిరాని ప్లాట్స్ ఇచ్చి చేతులు దులుపుకుందాము అని చూస్తున్నారన్నారు. ఇంతవరకు వారికీ న్యాయం జరగలేదని అన్నారు.

### కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మక్బుల్, తాజుద్దీన్ స్పందన



కాంగ్రెస్ నేత కమర్తపు మురళి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ని విమర్శించే స్థాయి మురళికి లేదని ధ్వజమెత్తారు. బిఆర్ ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నువ్వు బీఆర్ఎస్ నాయకులను విమర్శించే స్థాయి ఎక్కడిదన్నారు. తుమ్మల నాగేశ్వరావు సత్తుపల్లి ,ఖమ్మం ,పాలేరు నియోజక వర్గాలలో ఓడిన చరిత్ర ఉంది వారిని కూడ ప్రజలు బొంద పెట్టినట్టా అని ప్రశ్నించారు. నువ్వు ఎంత చించుకున్న నీకు పదవులు రావు నీకన్నా కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు చాలామంది వున్నారు వారికే ఇంతవరకు గతిలేదు. నీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడితే మంచిదని ధైర్యం ఉంటే బిఆర్ ఎస్ పార్టీ సింబల్ మీద గెలిచిన నువ్వు రాజీనామా చేసి మళ్ళీ గెలవాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, పాలనలో తప్పుడు నిర్ణయాల వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని విమర్శించారు. పువ్వాడ అజయ్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తుపెట్టుకున్నారని, మళ్ళీ బీఆర్ఎస్కు అవకాశమివ్వాలని భావిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, జ్యోతి రెడ్డి, భోజడ్ల రామ్మోహన్, ఎచ్చు ప్రసాద్, ఆరెంపుల వీరభద్రం, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్

- ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...?
- పింక్ కలర్ షర్ట్ వేసుకుంటే చాలు, మీరు వారికి ధరణి చట్టాన్ని చట్టం చేశారు
- అనాలోచితంగా ఆర్భాటంగా ధరణిని తీసుకోచ్చారు
- మేము తీసుకొచ్చిన భూ భారతి చట్టం పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం చేస్తుంది
- ధరణితో వచ్చిన నష్టాన్ని కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ(నేటి శుభోదయ): మొన్న వరంగల్ లో జరిగిన సభలో ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచితంగా ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ



మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే



చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అమలు

### నేలకొండపల్లి మండలంలో పర్యటించి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం,(నేటి శుభోదయ): అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి నాచేపల్లి గ్రామంలో కొత్త కొత్తూరు నుండి



వల్లభి వరకు ప్లాన్ నిధులు 40 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుండి కిష్టారం హై లెవెల్ బ్రిడ్జి వరకు 35 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూ, పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మన మధ్యలో ఉన్నాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామని అన్నారు. రాబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇబ్బందులు పడకుండా 40 లక్షల రూపాయలతో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు సిసి రోడ్డు నిర్మించుకుంటున్నా మని, రాబోయే 45 రోజుల గడువు లోగా ఈ పనిని పూర్తి చేసుకుంటామని అన్నారు. వరదలకు దెబ్బతిన్న రోడ్డులో పూర్తి స్థాయిలో పనులు చేశామని, గ్రామాలలో అవసరమైన చోట్ల నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని, పెండింగ్ ఉన్న చిన్న రోడ్డు పనులు కూడా భవిష్యత్తులో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఈఈ యుగంధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా కమిటీ హింస వేస్తుందా?



ఖమ్మం, ఇల్లందు,(నేటి శుభోదయ): ఇల్లు ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చినా ఆ ఆశను కుదిపేసిన స్థానిక ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ. ఎన్ని అర్జీలున్నా, ఎన్ని వేదనలు చెప్పినా జె.కె.ఓ.సి నిర్వాసితురాలైన ధరావత్ కైలాస బాయ్ పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న వారిపై మండిపడుతున్నారు బాధితురాలు. మంగళవారం సుదర్శనంగా ఆవేదన వ్యక్తం చేసిన కైలాస బాయ్, "ఇల్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను మెడలో దండ వేసి మాటిచ్చారు. ఇప్పుడు నా పేరే జాబితా నుంచి కట్ చేశారు. ఇది నీతినా? న్యాయమా?" అంటూ విలపించారు. పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, "మా కుటుంబం సింగరేణి ఇచ్చిన స్థలంలో చిన్న గుడిసెలో బతుకుతోంది. తల్లితో కలిసి కుట్టు మిషన్ తో జీవితం నెట్టుకుంటున్నా, వానపడితే లోపలే తడుస్తుంది. ఎండపడితే పైన రేకుల వేడి భరించలేకపోతున్నా. ఇది మానవత్వమా?" అంటూ ప్రశ్నించారు.



కమిటీ సభ్యులు అవకతవకలకు పాల్పడుతున్నారని, తన స్థానంలో అనర్హుల పేర్లు పెట్టి, ప్రభుత్వ ఉద్యోగులను కూడా జాబితాలో చొప్పించారని బహిరంగంగా వెల్లడించారు. "నాకు బిల్డింగ్ ఉందంటున్నారు. ఎక్కడ ఉందో చూపించండి!" అంటూ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మా కుటుంబం వేదనను ఒక్క నిమిషం ఆలోచిస్తే, ఈ జాబితా ఇలా ఉండేది కాదు. నా భవిష్యత్తో చెలగాటం ఆపండి. నాకు న్యాయం చేయండి" అని కోరారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి, బాధితురాలైన కైలాస బాయ్కు న్యాయం జరిగేలా చూడాలన్నది ప్రజల డిమాండ్. ఇల్లు కోసం పోరాడుతోంది ఆమె కానీ బాధ్యతలే కళ్లెదురుగా నిలుచున్నాయి.

## గుడివాడలో భార్యను కిరాతకంగా పొడిచిన భర్త



### భార్య పరిస్థితి విషమం

గుడివాడ ఏప్రిల్ 29 (అజయ్ నారగాని నేటి శుభోదయ ): భార్యపై అనుమానంతో నరికి చంపేందుకు యత్నించిన ఘటన కృష్ణాజిల్లా గుడివాడలో చోటుచేసుకుంది. భర్త విచక్షణ రహితంగా పొడవడంతో తీవ్రంగా గాయపడిన భార్యను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే గుడివాడ ఇందిరాగాంధీ కాలనీలో నివాసముంటున్న మట్ట అశోక్, భూమిక దంపతులకు ఐదేళ్ల క్రితం వివాహం అయింది వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న అశోక్ దురలవాట్లకు బానిసై, తరచు భార్యను వేధిస్తూ ఉండేవాడు. ఇటీవల జరిగిన గొడవతో పిల్లలు తీసుకొని భార్య భూమిక స్థానికంగానే నివాసం ఉంటున్న తల్లి రాణి ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో మంగళవారం తన బట్టలు తీసుకునేందుకు చెల్లి అనుష్కతో కలిసి ఇంటికి వెళ్ళిన భూమికపై భర్త అశోక్ కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి, ముఖంపై, పొట్టలో పొడిచేశాడు. అడ్డువెళ్లిన అనుష్క పై కూడా దాడి చేయడంతో చేతికి తీవ్ర గాయమైంది. గాయపడిన ఇరువురిని హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. భూమిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించారు. దురాలవాట్లకు బానిసై తరచూ కుమార్తె భూమికను అల్లుడు కొడుతూ ఉంటాడని తల్లి రాణి కన్నీటి పర్యంతమైంది. కేసు నమోదు చేసిన గుడివాడ టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పరారీ లో ఉన్న అశోక్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.సంఘటన స్థలాన్ని డీ. ఎస్. పి.ధీరజ్ వినీల్ పరిశీలించారు.

## నిత్య ప్రజా క్షేత్రంలో బచ్చు నాగమల్లేశ్వరరావు

సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** కూకట్పల్లి ఏప్రిల్ 29, 2025.: కాంగ్రెస్ లో ఎదుగుతున్న నేత బచ్చు నాగమల్లేశ్వరరావు నిత్య ప్రజా క్షేత్రం లో దూకుడు పెంచాడు నిత్యం సేవా కార్యక్రమాలతో అందరి మన్ననలు పొందుతున్నారు. కాంగ్రెస్ లో చేరిన నాటినుండి తనదైన ముద్ర వేస్తూ పెద్దలను మెప్పిస్తూ 114 డివిజన్ లో తన సైన్యాన్ని పెంచుకుంటూ వెళ్తున్నారు.



**క్రీడాకారులుకు మజ్జిగ పంపిణి :**

నిత్య ప్రజా సేవలో ఉండే బచ్చు నాగమల్లేశ్వరరావు వేసవి ఎండల దృష్ట్యా క్రీడాకారుల కు తనవంతు సహకారంగా మజ్జిగ పంపిణి చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు.

**కాపు సామాజిక వర్గంలో మంచి గుర్తింపు :**

114 డివిజన్ లో కీలక ఓటు బ్యాంకు గా ఉన్న కాపు సామాజిక వర్గం, అదే సామాజిక వర్గానికి చెందిన బచ్చు నాగమల్లేశ్వరరావు కు పూర్తిగా ప్రోత్సాహం లభించడం, కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ లోను కీలక పాత్ర పోషిస్తూ ఆ సామాజిక వర్గం లో గుర్తింపు పొందడం బచ్చు నాగమల్లేశ్వరరావు కు బలమైన అంశం.

## ఉచిత మెగా వైద్య శిబిరం




ముత్తారం మండల ప్రతినిధి: **(నేటి శుభోదయ):** ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులకు మంగళవారం కరీంనగర్ లోని ప్రముఖ పేరుగాంచిన మెడికవర్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... గౌడ సంఘం వాళ్లతో పాటు మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో దాసరి చంద్రమౌళిగౌడ్, అల్లాడి యాదగిరిరావు, చేరాల వెంకటేష్, గౌడశెట్టి సత్తయ్య, కె.సన్ని, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి : ఎమ్మెల్యే



**(నేటి శుభోదయ):** 29 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి: మహిళలకు స్వయం ఉపాధి పెంపొందించేందుకె.. కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కారంపూడి పట్టణంలోని సచివాలయం-2లో మంగళవారం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ తరగతూ లను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మహిళాల స్వయం ఉపాధి కోసం.. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమలను ప్రవేశ పెట్టనందని తెలిపారు. మహిళలు స్వయంగా తమ జీవనోపాధి పెంపొందించేందుకే... కుట్టు మిషన్ల శిక్షణ తరగతులను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకే అనేక సంక్షేమలను ప్రవేశపెట్టిందన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలి

## గౌడ కార్పొరేషన్ ద్వారా బీసీలక న్యాయం చేయాలి

## ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. చైర్మన్ కొనకళ్ళ నారాయణ



విజయవాడ, ఏప్రిల్ 29 ( అజయ్ నారగాని నేటి శుభోదయ): రాష్ట్రంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తోందని, అర్హులందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందాలని, అప్పుడే ప్రభుత్వ పనితీరు తెలుస్తుందని, గౌడ కార్పొరేషన్ ద్వారా గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజికవర్గీయులకు న్యాయం చేయాలని ఏపిఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు. మంగళవారం గొల్లపూడి బీసీ భవన్లో ఏపి గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో కార్పొరేషన్ తొలి సర్వసభ్య



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ.. బీసీ వర్గాలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలా ప్రతీ ఎన్నికల్లోనూ అండగా నిలుస్తున్నాయన్నారు. గౌడ కార్పొరేషన్ ద్వారా కార్పొరేషన్ పరిధిలో ఉన్న గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజికవర్గీయులు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తోపాటు డైరెక్టర్లకు సూచించారు. సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో పైన పేర్కొన్న సామాజికవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గత చైర్మన్ జయప్రకాష్ సారథ్యంలో 2014-19 సంవత్సరాల్లో గౌడ కార్పొరేషన్ ద్వారా రూ.110 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. గత అయిదేళ్ల వైకాపా ప్రభుత్వం పేరుకే కార్పొరేషన్లు ఏర్పాటుచేసినా ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా దారుణంగా మోసం చేసిందన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేస్తోందని, ఆదరణ పథకం ద్వారా ఉపకరణాలతోపాటు గ్రూపు రుణాలు ఇస్తోందని, ఇవన్నీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజికవర్గీయులకు చేరి వారంతా లబ్దిపొందేలా గురుమూర్తి సారథ్యంలో కృషి చేయాలని నారాయణరావు సూచించారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు సాధ్యమని, బాధిత వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ మేమున్నామంటూ భరోసా కల్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఆకాంక్షలు, గౌడ కార్పొరేషన్ కలలు సాకారం అవుతామన్నారు. మనపై ఎంతో నమ్మకంతో గౌడ కార్పొరేషన్ బాధ్యతలను అప్పగించిన సీఎం చంద్రబాబు సారథ్యంలో మనమంతా పనిచేస్తూ ఆయన కలల సాకారమే లక్ష్యంగా ముందుకుసాగాలన్నారు. తాను చైర్మన్ అన్న భావనకంటే మనమంతా ఒక్కటేనన్న భావనతో ఉంటానని, తనకు పెద్ద, చిన్నా, పేద ధనిక తారతమ్యం ఉండని, తాను ఎక్కడైనా ఒదిగే ఉంటానని, మనంపై నమ్మకం ఉంచి మనకు బాధ్యతలు అప్పగించిన చంద్రన్న ఆశయాల సాధనే ధ్యేయంగా పనిచేద్దామని, మనమంతా ఐక్యంగా పనిచేసి గౌడ కార్పొరేషన్కు వన్నె తీసుకువద్దామని గురుమూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో పేర్కొన్న పలు అజెండాలపై గురుమూర్తి మాట్లాడారు. ముఖ్యంగా కల్లు ద్వారా నీరా పరిశ్రమను మరింత అభివృద్ధి చేయాలని, తాటి ఉత్పత్తులైన తాటిబెల్లం, తాటి షుగర్ తదితరాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గౌడ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటామని. చంద్రన్న బీమా పథకం మళ్లీ అమలుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళదామని, ఏపీలో గీత కార్మికుల కోసం తాటికల్లు బోర్డు ఏర్పాటుకు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా గౌడ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు కృషిచేస్తామన్నారు. మనం కష్టపడి పనిచేస్తే నిధులిచ్చేందుకు సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారన్నారు. బాబుతోనే బీసీల బాగు సాధ్యమన్నారు. తాను దివంగత ఎన్టీఆర్ హయాం నుంచి, ఆ తరువాత నేటి సీఎం చంద్రబాబు నాయకత్వంలో పార్టీనే నమ్ముకుని ముందుకుసాగుతున్నానని, ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తనకు గౌడ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇచ్చారని, తనపై నమ్మకంతో ఆయన ఇచ్చిన చైర్మన్ పదవికి వన్నెతెచ్చేలా పనిచేస్తానన్నారు. విజనరీ నాయకుడైన చంద్రబాబుతోనే గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజికవర్గాల అభివృద్ధి సాధ్యమని, పాలనలో అన్నిఅంశాలను మిళితం చేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర సాధన దిశగా ముందుకు నడుపుతున్న బాబు బాటలో మనమంతా పయనిస్తూ సీఎం చంద్రబాబు మనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా కార్యదీక్షతో పనిచేసి గౌడ కార్పొరేషన్ను రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ల కన్నా మొదటిస్థానంలో ఉంచుదామని, అందుకు మీరంతా తనకు సహాయ సహకారాలు అందించాలని గౌడ కార్పొరేషన్ పాలకవర్గాన్ని వీరంకి గురుమూర్తి కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్స్ సొంటి శివరాం ప్రసాద్ ,లక్ష్మీ శైలజ , బండి ధనుంజయ్ , మట్ట ప్రకాష్ , యామన నారాయణ , వీరమల్ల వరలక్ష్మి, బడుగు శ్రీకాంత్, జంపాన రామచంద్ర , కందుల వెంకటరమణ , వెలగాన సూర్యారావు , పామర్తి వెంకటరమణయ్య, మిద్దె ఆదినారాయణ, భాస్కర్, తుమ్మల చెంగయ్య, మట్ట మంగరాజు పాల్గొనడం జరిగింది

## మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు మే మాసంలో ఏండలనుంచి ఉపశమనం పొందేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.మంచర్ల రవీందర్ (నేటి శుభోదయ): మన తెలంగాణలో ముఖ్యముగా రాబోవు రోజులలో మే మాసములో ఎండల తీవ్రతలు ఎక్కువగా ఉంటాయ అందుకే ఎండ తీవ్రత ప్రభావాలను తగ్గించేందుకు తగు జాగ్రత్తలు తీసుకుందామని మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు.ఈమేరకు సబితా రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేసారు.మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పలు సూచనలు చేసారు. ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరిగా వాడాలని . దూదితో నేయబడిన తెలుపు/లేత రంగు పలుచటి వస్త్రాలను ధరించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో నెత్తికి టోపి లేదా రుమాలు పెట్టుకోవాలని చెప్పారు. ఉప్పు కలిపిన మజ్జిగ/గ్లూకోజ్ కలిపిన నీరు/ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము తీసుకోవాలి. వడదెబ్బలకు గురైన వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించి .చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరం అంతా తుడవాలి. సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో



సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.??ఎండలో ఎక్కువ సేపు ప్రయాణించినా, పని చేసినా, మనిషి మెదడులో ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్రం దెబ్బతినడం వల్ల వడదెబ్బ బారిన పడతాము.

### వడదెబ్బ లక్షణాలు

తలనొప్పి, తలతిరగడం, తీవ్ర జ్వరం, చర్మం పొడిబారడం, వాంతులు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి, నాలుక ఎండిపోవడం, శరీరంలోని లవణాలు, కోల్పోవడం, నాడి వేగంగా కొట్టుకోవడం మూత్ర విసర్జనలో మంట మొదలుగనవి... ఎండవేడిలో ఎక్కువ సేపు పనిచేయకూడదు మధ్యలో చల్లని ప్రదేశాలో సేద తీరుతూ పని చేసుకోవాలి.??తగిన జాగ్రత్తలేని, నిల్వ చేయబడిన ఆహార పదార్థాలు భుజించరాదు. అదేవిధముగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులును ఆదేశించడం జరిగినది. పై జాగ్రత్తలు పాటిద్దాం వడదెబ్బ నుండి రక్షించుకుందాం.అని అన్నారు.

## వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన : జి.యం. నరేంద్ర సుధాకర రావు



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి రామగిరి, సెంటినరీ కాలనీ, ఏప్రిల్-30 : వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను స్థానిక రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణం నందు పద్దెనిమిది సంవత్సరాల లోపు ఉన్న సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం నిర్వహించనున్న వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని మంగళవారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం కోసమే కాకుండా, మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని అన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సింగరేణి సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందనీ, ఉద్యోగుల కోసమే కాకుండా వారి పిల్లల కోసం కూడా ఇలాంటి కార్యక్రమాలు గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఇలాంటి క్రీడా శిక్షణా శిబిరాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకొని, ఆయా క్రీడా విభాగాలలో నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు. దీనిలో భాగంగా ఫుట్ బాల్, వాలీబాల్,విలువిద్య, హాకీ క్రీడా విభాగాలలో 25 రోజుల పాటు శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడా మైదానంలో ఉన్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. శిక్షకులు హాజరైన పిల్లలలో క్రీడా నైపుణ్యాన్ని పెంచాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వేసవి కాల ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి. శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి.సునిల్ ప్రసాద్, క్రీడల సమన్వయకర్త కె.నరసింహారెడ్డి ఇతర అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష



**( చేరాలరవీందర్, మంథని ఆర్సీ ఇంచార్జ్)**

మంథని / పెద్దపల్లి, ఏప్రిల్-29 (నేటిశుభోదయ దినపత్రిక): పెద్దపెల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన జస్టిస్ సునీతా కుంచాల ను మంగళవారం జిల్లా కోర్టు లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

## సుల్తాన్ పూర్ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HM&FW Department - Establishment of new Primary Health Centre at Sulthanpur Village, Choutakur Mandal, Sangareddy district - Administrative Sanction - Orders - Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (I) DEPARTMENT

G.O.Rt.No.172 Dated:25.04.2025
Read:-
From the DPHFW, Hyd., Lr.Rc.No.2261/Plg.C/2024, dt:18.12.2024.

ORDER:

In the reference read above, the Director of Public Health & Family Welfare, Hyderabad has submitted proposals for establishment of new Primary Health Centre at Sulthanpur Village, Choutakur Mandal, Sangareddy District.

2. Government after careful examination of the matter, hereby accord administrative sanction for Rs.260.00 lakh for establishment of new Primary Health Centre at Sulthanpur Village, Choutakur Mandal, Sangareddy District towards non recurring expenditure (civil works) under the Head of Account "4210-01-110-25-28-530-531-for upgradation of PHCs".

3. The Director of Public Health & Family Welfare, Hyderabad shall take necessary action in the matter accordingly.

4. This order issues with the concurrence of Finance (EBS.V) Department vide their U.O.No.2883332-A/303/A2/EBS.V-M&H/2024 dated:10.01.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To
The Director of Public Health & Family Welfare, Hyderabad
The Managing Director, Telangana State Medical Services & Infrastructure Development Corporation, Hyderabad.
Copy to:
Joint Secretary to C.M.
PS to Min (HM&FW)
PA to Secy. (HM&FW)
The District Collector, Sangareddy district.
The Accountant General, Telangana, Hyderabad.
The District Treasury Officer, Sangareddy district.
The Finance (EBS.V) Department.
Sf/sc.

//FORWARDED::BY ORDER//
SECTION OFFICER

సంగారెడ్డి,:ఏప్రిల్ 29,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్): చౌటకూర్ మండలం సుల్తాన్ పూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి 2.60 కోట్ల నిధులను కూడా మంజూరు చేశారు.

## వినతి పత్రం అందజేసిన మెదక్ ఎంపీ



మెదక్ జిల్లా:ఏప్రిల్ 29,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్): ఢిల్లీలో జాతీయ రహదారుల శాఖ కార్య దర్శి ఉమా శంకర్కి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు వినతి పత్రం అందజేశారు. సూర్యాపేట-సిద్దిపేట మీదుగా సిరిసిల్లకు వెళ్లే 365బీ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోతున్న రైతుల ప్రతినిధి బృందంతో కలిసి అందజేశారు. దుద్దేడ, ఎన్సాన్పల్లి, మర్పడగ, బురుగుపల్లి, ఖమ్మంపల్లి, తడకపల్లి, తదితర గ్రామాల్లో రైతులు కోల్పోతున్న భూముల వివరాలను అధికారులకు వివరించారు.

## ఆసక్తి గలవారు దినసరి మార్కెట్ వేలం లో పాల్గొనండి పంచాయతీ ఈవో



యాడికి ఏప్రిల్ 29 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని పంచాయతీ ఆదాయ వనరులైన దినసరి మార్కెట్, బస్టాండ్ మరియు జంతువదశాల సుంకం వసూలు చేసుకోవడానికి ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనవచ్చని పంచాయతీ ఈవో అశ్వర్థమ నాయుడు తెలియజేశారు. 30వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు యాడికి పంచాయతీ కార్యాలయం నందు ఈ వేలం నిర్వహిస్తామని తెలిపారు. వేలంలో పాల్గొనాల్సిన అభ్యర్థులు దినసరి మార్కెట్కు లక్ష రూపాయలు బస్టాండ్ కు లక్ష రూపాయలు జంతువు దశాలకు 50వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనే వారిలో హెచ్చు పాటదారుడు అదే రోజు మూడు శాతం స్టాంప్ డ్యూటీని కలుపుకొని అమౌంట్ చెల్లించాల్సి ఉంటుందని అట్ల చెల్లించని యెడల వేలం రద్దు పరుస్తామని తెలిపారు. వేలం దక్కించుకున్న వారు 1-04-2025 నుంచి 31-03-2026 సంవత్సరం కాలం పాటు సుంకము వసూలు చేసుకోవచ్చని తెలిపారు.

## నిరుద్యోగులకు అదిరిపోయే వార్త....ఇంటర్, డిగ్రీ అర్హతతో.. ఏపీ సీఐడీ నిఘా విభాగంలో ఉద్యోగాలు..! రాత పరీక్ష లేనేలేదు...వార్త చదివితే పోలా....దేనికి ఆలస్యం




**(నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు సీఐడీ విభాగంలో ఉద్యోగాలు పొందే అవకాశం వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ విభాగంలో కేటగిరీ బి టెక్నికల్, ఇతర ట్రేడ్‌ల కింద 28 మల్టీ-స్కిల్డ్ హెూమ్ గార్డ్ పోస్టుల భర్తీకి సంబంధించి తాజాగా నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఎవరైనా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు సీఐడీ విభాగాధిపతి రవిశంకర్ అయ్యన్నార్ సోమవారం (ఏప్రిల్ 28) ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 28 హెూంగార్డు పోస్టులను భర్తీ చేయనున్నారు. పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పని సరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసితులై ఉండాలి. కనీస విద్యార్హతల కింద.. ఇంటర్మీడియట్, బీటెక్, ఎంసీఏ, బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్స్ చదివిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. 2025 మే 1 నాటికి అభ్యర్థుల వయోపరిమితి 18 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి. పురుషుల ఎత్తు 160 సెం.మీ, మహిళల ఎత్తు 150 సెం.మీ ఉండాలి. ఎస్టీ మహిళా అభ్యర్థులకు 5 సెం.మీ. మినహాయింపు ఉంటుంది. దరఖాస్తు దారులకు తప్పనిసరిగా కంప్యూటర్ నైపుణ్యాలతోపాటు చెల్లుబాటు అయ్యే LMV/HMV డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే 1, 2025వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. నింపిన నింపిన దరఖాస్తులను ఈ కింది అడ్రస్‌కు రిజిస్టర్డ్ పోస్టులో పోస్టు చేయవచ్చు. లేదంటే ఈ చిరునామాకు వెళ్లి నేరుగా దరఖాస్తులు సమర్పించొచ్చు. మే 15, 2025వ తేదీలోగా దరఖాస్తులు పంపించవల్సి ఉంటుంది. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే.. కేవలం ధ్రువపత్రాల పరిశీలనతో పాటు శారీరక కొలతల పరీక్ష, కంప్యూటర్, టైపింగ్, డ్రైవింగ్ నైపుణ్యాలపై పరీక్ష ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు రోజుకు రూ.710 చొప్పున డ్యూటీ అలవెన్స్ చెల్లిస్తారు. ఇతర పూర్తి వివరాలకు 94407 00860 సీఐడీ కంట్రోల్ రూం ఫోన్ నంబర్‌ను పని వేళల్లో సంప్రదించాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక %జ×ణ% వెబ్‌సైట్ నుంచి వివరణాత్మక నోటిఫికేషన్, అర్హత మార్గదర్శకాలు, దరఖాస్తు ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**అడ్రస్..**

**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్, ఏపీ పోలీసు హెడ్ క్వార్టర్స్, మంగళగిరి-522503**

## ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలి

### కరువు జిల్లాను ఆదుకుంటున్న ఆర్డీటి సంస్థను కాపాడుకుందాం

### తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి




తాడిపత్రి ఏప్రిల్ 29 నియోజకవర్గ ఇన్చార్జి బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): కరువు జిల్లాను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఆర్డీటి సంస్థను సంరక్షించాల్సిన తరుణం వచ్చిందని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యం బాలేదు మన ఆర్డీటి ఉంది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చదువుకోవాలనుంది మన ఆర్డీటి ఉంది. ఇల్లు కట్టుకోవాలని ఉంది దానికి మన ఆర్డీటి ఉంది.చిన్న వ్యాపారం కోసం రుణం కావాలి మన ఆర్ డి టి ఇస్తుంది.కళల పట్ల అభిరుచి ఉందా పద నేర్చుకో ఆర్డీటి సహకరిస్తుంది..!1969 లో చిన్న చినుకుగా మొదలైన ఈ మహా యజ్ఞం నేడు దాదాపు మూడు జిల్లాలలో విస్తరించి పేదల పాలిట సంక్షేమ ప్రధాయినిగా మారింది..!!ఇక దివ్యాంగుల విషయంలో మా ఆర్డీటి సంస్థ చూపిస్తున్న చొరవ అంతా ఇంతా కాదు వీలుంటే ఓసారి బుక్కరాయ సముద్రం సందర్శించండి మాటలు చాలవు చెప్పడానికి.ఇక మా



అనంతపురం గ్రామీణ ప్రాంతాలలో చిన్న జబ్బు చేసిన ముందు గుర్తుకు వచ్చేది ఆర్డీటి హాస్పిటల్ తక్కువ ఖర్చు అంటే వంద రూపాయలు బిల్ అయితే పది రూపాయలు మాత్రమే కట్టాలి..!! మెరుగైన వైద్యం కోసం బత్తల పల్లి హాస్పిటల్ ఉంది.ఇక మంచి మార్కులు వచ్చి చదివే స్థోమత లేక పోతే పెద్ద పెద్ద కార్పరేట్ కాలేజ్ లలో చేర్చి సబ్బు నుండి కాలేజ్ హాస్టల్ ఫీ వరకు అంతా ఆర్డీటి సంస్థ భరిస్తుంది..!ఇలా ఒకటి కాదు రెండు కాదు అన్ని విషయాల్లో మాతో ఆర్ డి టి ఉంది మా సంతోషంలో, మా బాధల్లో, మా కష్ట సుఖాల్లో అన్నిటిలో ఆర్డీటి అనే గొప్ప సంస్థ ఉంది అనే భరోసాను కల్పించిందని ఇటువంటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ అని జెసి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

## ఎన్ఫోర్స్ మెంటు బృందానికి అభినందనలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** హైదరాబాద్: కమలాసన్ రెడ్డి, ఐపీఎస్ డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు అదనపు కమిషనర్ ఖురేష్, నిజామాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని అభినందించారు. నిషేధిత గంజా మాదకద్రవ్యాలను గుర్తించి పట్టుబడిన కేసులో, మొత్తం 30 కిలోల డ్రై గంజా, ఒక కారు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని, ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినందుకు ఈ అభినందనలు లభించాయి. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ నిజామాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందానికి రూ.15,000 నగదు బహుమతిని అందజేసి, భవిష్యత్‌లో మరిన్ని కేసులను గుర్తించేందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ స్వప్నా, ఎస్ఐ రామకుమార్ మరియు సిబ్బంది హమీద్, అవినాష్, విష్ణు, సుకన్య, శ్యామ్ సుందర్, సాయి కుమార్ లు నగదు బహుమతిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ శ్రీ వి.సోమిరెడ్డి, ఎస్‌టిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవని మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ప్రదీప్ రావు పాల్గొన్నారు



## రుణమాఫీపై ఏ రచ్చబండ కాడ మాట్లాడుదాం..

### కేసీఆర్ కి జగ్గారెడ్డి సవాల్



సంగారెడ్డి:ఏప్రిల్ 29,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్)సంగారెడ్డి: కేసీఆర్ పదేండ్లలో20 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏడాదిలోనే 22 వేల కోట్లను మాఫీ చేసింది.. పదేండ్లలో వాళ్లు చేస్తే.. మేం ఏడాదిలోనే చేశాం. కేసీఆర్ గొప్పోడా.. లేదా రేవంత్రెడ్డి గొప్పోడా..? ప్రజలు ఆలోచించాలి. రుణమాఫీ మీద డిబేట్ కు కేసీఆర్ ఎక్కడికి వస్తాడో చెప్పాలి. ఏ బాయి కాడికి, ఏ రచ్చబండ దగ్గరికి వచ్చిన సరే.. నేను సిద్ధమే' అని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఇవాళ గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళలు ఉచిత బస్ ప్రయాణం చేస్తే కెసిఆర్ ఓర్వ లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు.మేము అడ్డుకుంటే బీ ఆర్ ఎస్ సభనడిచేదా? బీఆర్ ఎస్ నాయకులు డాన్స్ లు చేసే వారా? కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి స్వేచ్ఛ దొరికింది. సచివాలయంలోకి అందరూ స్వేచ్ఛగా పోతున్నారు. కేసీఆర్ హాయంలోకి ఎవ్వరిని పోనియ్యలేదు' అని జగ్గారెడ్డి అన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి'

### అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.

### పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఆడిటోరియం హాల్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రధానంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్దీకరణకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని, ఏ విధంగా చూసినా ఇది రైతులకు వారి భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించేలా అన్ని అంశాలను పొందుపర్చారని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. కాగా, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తొలి విడతగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 మంది చొప్పున నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు అందరూ ఇళ్లను నిర్మించుకునేలా వారికి తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నామమాత్రపు రుసుముతో ఇసుక సరఫరా అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ



హనుమంతు మాట్లాడుతూ, ధరణి వల్ల పరిష్కారం కాని అనేక భూ సంబంధిత సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం జరిగేలా ప్రభుత్వం ఈ నూతన చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ధరణిలో ఉన్న భూముల రికార్డులను భూభారతిలో నమోదు చేస్తారని అన్నారు. భూమి వివరాలు ఏమైనా తప్పుగా నమోదైతే, భూ భారతి చట్టం అమలులోకి వచ్చిన ఏడాది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే, జూన్ మాసాలలో నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ అన్ని రెవెన్యూ గ్రామాలలో అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, భూ సమస్యలు కలిగిన రైతులు ఈ సదస్సులలో అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ లు తమతమ స్థాయిలో విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. వీటిపై రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని వివరించారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలోనే భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. అంతేకాకుండా భూమి వివరాలు, హద్దులను స్పష్టంగా సూచించేలా భూ పటం (సర్వే మ్యాప్)ను పట్టా పాస్ బుక్కులలో పొందుపరుస్తారని అన్నారు. భూమి హక్కుల రికార్డులు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునే విధానం ఉండేదని, ప్రస్తుత భూ భారతి చట్టంలో హక్కుల రికార్డు పారదర్శకంగా ఉంటుందన్నారు. ఎవరైనా సర్టిఫైడ్ కాపీలు కావాలంటే భూ భారతిలోని ఫారంలో రూ.10 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చుని, తహశీల్దార్ సర్టిఫైడ్ కాపీలు జారీ చేస్తారని సూచించారు. గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్లను ప్రభుత్వం నిర్వహిస్తుందని, భూమి హక్కుల రికార్డుల్లోని వివరాలను ఈ రికార్డులో ఆన్ లైన్ ద్వారా పొందుపరుస్తారని తెలిపారు. మ్యుటేషన్ చేసిన ప్రతిసారి ఆన్లైన్ లో గ్రామ లెక్కల్లో మార్పులు జరుగుతాయని, ప్రతి సంవత్సరం డిసెంబరు 31వ తేదీన గ్రామ రెవెన్యూ రికార్డులను ప్రింట్ తీసి భద్రపరుస్తారని అన్నారు. ఏటేటా రిజిస్టర్ల వివరాల అప్ డేట్, నిర్వహణ వల్ల భూముల వివరాలు పక్కాగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలైన తర్వాత గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ నిలిచిపోయిందని, తిరిగి ప్రస్తుతం భూభారతి తో మళ్లీ రికార్డుల నిర్వహణ జరుగుతుందని వివరించారు. మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ లలో అధికారులు ఎవరైనా కావాలని తప్పిదాలకు పాల్పడితే, అలాంటి వారిపై కేసులు నమోదు చేసేలా భూభారతి చట్టంలో నిబంధనలు పొందుపర్చారని, తద్వారా పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే, సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సదస్సులో భూభారతి చట్టంపై రైతులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఈ రోజు పిసిసి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎంఎల్సి, సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్ బాల్మూర్ వెంకట్,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... నాయకులుగా మనం ప్రజల సమస్యలు తీర్చడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని,అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు. బీజేపీ, బి ఆర్ స్ జిల్లాకు చేసిందేమీ లేదు.ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలి నేను



మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు త్రాగు సాగు నీరు అందాలని ప్యాకేజ్ 21,22,23 ప్రాజెక్టు తీసుకువస్తే దానిని వారి స్వార్థల కొరకు ఆపినారు. 300 కోట్లతో అయిపోయే పనిని 3000 కోట్లు పెట్టి కాంట్రాక్టులకు ఇచ్చారు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలి. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి.యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం. జిల్లాలో క్రమపద్ధతిలో నీళ్లు నిల్వ చేస్తూ పంటలు పండిస్తున్నాము. అందరూ పార్టీ సమావేశాలకు తప్పకుండా రావాలి. ఏఐసీసీ ఆదేశాల మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి,కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే



మా లక్ష్యం, భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంది.ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి,సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్ బాల్మూర్ వెంకట్ మాట్లాడుతూ... ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే,ఎంపీ రాహుల్ గాంధీ,సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,క్షేత్ర స్థాయిలో సంస్థాగతంగా పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ సిద్ధాంతాలు నమ్ముకున్న వారిని అబ్జర్వర్లుగా నియమించారు. జిల్లాకు కాంగ్రెస్ కార్యకర్తగా రావడం జరిగింది. జిల్లాలో అన్ని అసెంబ్లీ లలో పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించేవిదంగా సమావేశం నిర్వహించడం జరుగుతుంది. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమనికి సంబంధించి జిల్లా స్థాయిలో ఒక బహిరంగ సభ నిర్వహించాల్సి ఉంటుంది. అన్ని నియోజకవర్గాల నాయకులను సమన్వయం చేసుకొని ఎప్పుడూ సమావేశం నిర్వహించడం జరుగుతుంది అనే విషయం పిసిసి అధ్యక్షులకు తెలపాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగిన విధంగా అన్ని అసెంబ్లీలో అందరూ నాయకులను కలుపుకొని మే 4 నుండి10 తేదీ లోపు నియోజకవర్గ సమావేశాలు నిర్వహించాలి అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడూ నిర్వహిస్తున్నారూ అనేది తేదీలు తెలపాలి.పార్టీ కష్టపడ్డ వారిని గుర్తిస్తుంది రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా పార్టీ ఆదేశాల మేరకు వేరే నియోజకవర్గం లో పనిచేశాను.ఎంఎల్సి ఉపఎన్నికల్లో ఓటమిపాలైన పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పనిచేశాను. ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేశాను.పార్టీ రాష్ట్ర నాయకత్వం నా శ్రమను గుర్తించి నాకు ఎంఎల్ఏ గా అవకాశం ఇచ్చింది.పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచేది ఎవరు.రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి.కావున మనలో మనం కలిసి ఉండాలి పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది. మండల అధ్యక్షులుగా 5 పేర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా 3 పేర్లు ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు 5 పేర్లు తీసుకోవడం జరుగుతుంది. 2017 కన్నా ముందు ఎవరైతే పార్టీలో ఉన్నారో వారికే ముందు అవకాశం ఇవ్వడం జరుగుతుంది.ఎవరినైనా అభ్యర్థిగా ఇచ్చే ముందు వారి మొత్తం అనుభవం,ఇప్పటివరకు పార్టీ కోసం ఎన్నికల్లో పనిచేశారు మొత్తం రిపోర్ట్ ఇవ్వాలి. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి కారణమయ్యలో వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికే మేము ఇక్కడికి వచ్చాము.క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి. ఈ కార్యక్రమంలో జై బాపు జై భీం జై సంవిధాన్ బోధన్ అర్బన్ ఇంచార్జి సత్యనారాయణ,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,రాష్ట్ర విత్తనబివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ ఎంఎల్సి లు రాజేశ్వర్,అరికెలా నర్సారెడ్డి,ఆకుల లలిత,ఏనుగు రవీందర్ రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,%అ౦ఎ౦ఎ౦% చైర్మన్ తారా చాంద్,ఆర్మూర్ వినయ్ రెడ్డి,బాల్కొండ సునీల్ రెడ్డి,జావేద్ అక్రమ్,మరియు జిల్లా వివిధ అనుబంగ విభాగాల అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### భూ భారతి క్రింద వచ్చే ప్రతి భూ సమస్య పరిష్కారించాలి

### ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

### మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ (ప్రత్యేక ప్రతినిధి) :: యాసంగి పంట చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు, భూభారతి చట్టం అమలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు



ధరపై కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్ కు తరలించాలని మంత్రి అన్నారు. కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని, రైతులకు ఎక్కడ నష్టం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి భూభారతి రైతు సదస్సుల ద్వారా నేలకొండపల్లి మండలంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. మనం 20 రెవెన్యూ గ్రామాలకు ఇప్పటివరకు 2380 దరఖాస్తులు స్వీకరించామని, వీటిలో వెంటనే పరిష్కారం చూపేందుకు అవకాశం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రైతులకు భూ భద్రత కల్పించేందుకు ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పూర్తి స్థాయిలో వినియోగించాలని, సాదా బైనామా దరఖాస్తులను వంద శాతం పరిష్కరించాలని, భూ భారతి చట్టం రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని, నిర్దేశిత సమయంలో దరఖాస్తుల పరిశీలన జరగాలని, కార్యాలయం చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం ఉండకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేయాలని అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న నిర్మాణాల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తే లక్ష రూపాయ లను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన లబ్ధిదారుల జాబితాను మరో సారి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులు ఎవరైనా ఉంటే తీసి వేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు గ్రౌండ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని, ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఇబ్బందులు ఉంటే వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, డిఏఓ పుల్లయ్య, డిసిఓ గంగాధర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన

## -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** గంగస్థాన్ పేస్ 1 లో జరుగుతున్నా భూగర్భ మురుగునీటి జలాల పనులను మరియు మురుగు నీటి శుద్ధికరణ కర్మాగారాన్ని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించడం



జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వల నుండి ఇందూర్ కార్పొరేషన్ కి అమృత్ -2 కింద ఇందూర్ నగరానికి భూగర్భ మురుగు నీటి జలాల అభివృద్ధి - వాటర్ వర్క్స్ పనులకు సుమారు 400 కోట్లు విడుదల కావడం జరిగింది అన్నారు. భూగర్భ మురుగు నీటి జలాల పనులలో భాగంగా నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. నగరంలో భూగర్భ మురుగు నీటి జలాల పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు.వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు - కాంట్రాక్టర్ కు సూచించారు. అర్బన్ నియోజకవర్గంలో రాబోయే ఏడాదిన్నార కాలంలో ప్రతి ఇంటికి డ్రైనేజీ కనెక్షన్ ఇచ్చి నగరంలో డ్రైనేజీ సమస్య తీరుస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ నగేష్ రెడ్డి, సాయి చంద్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ,బీజేపీ కంటేశ్వర్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బీజేపీ నాయకులు సాయి ప్రవీణ్, మఠం పవన్, ఆనంద్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాదు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందుల పరిశీలిన....



## నూడా చైర్మన్ కేశ వేణు

( నేటి శుభోదయ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్): ఈ రోజు నిజామాబాద్ నూడా చైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్,ట్రాఫిక్ ఎసిపి నారాయణ , ఆర్-బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ అందరూ కలిసి నూడా,మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్,ఆర్-బి విభాగాల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ జంక్షన్ లలో ట్రాఫిక్ ఇబ్బందులను పరిశీలించి కొత్త జంక్షన్ లను ప్రతిపాదించారు. అదేవిధంగా వినాయక్ నగర,బోధన్ రోడ్,గౌతం నగర్, హైద్రాబాద్ బైపాస్ ఏరియాలలో నీళ్ల జామ్ ను పరిశీలించి వచ్చే వర్షాకాలంలో ఇబ్బంది లేకుండా నీళ్లు పోవడానికి పెద్ద నాళాలు నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముగ్గురి వల్ల నగరంలో స్మార్ట్ సిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.వీరి ఆధ్వర్యంలో జిల్లా మరియు నగరం అభివృద్ధి చెందుతున్నందుకు జిల్లా మరియు నగర ప్రజల తరుపున కేశ వేణు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా విద్యాశాఖ అధికారిగా సామినేని సత్యనారాయణ

## ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి గా పనిచేస్తున్న సోమశేఖర శర్మ బుధవారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయన స్థానంలో డైట్ లెక్చరర్ గా పనిచేస్తున్న సామినేని సత్యనారాయణ ను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు తో నియమిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆర్టీసీ సమ్మె సైరన్ మే 7 నుంచి బస్సులు బంద్




హైదరాబాద్,**(నేటి శుభోదయ):** తెలంగాణలో సమ్మె సైరన్ మోగింది. మే 7 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న ప్రకటించారు. ఆర్టీసీ సమ్మె పై నారాయణగూడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన కార్మిక సంఘాలు సమ్మె వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న మే డే స్ఫూర్తితో ఆర్టీసీ సమ్మెకు సిద్దమైనం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలి. మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలి. సమ్మెకు ముందు ఆర్టీసీ కార్మికులు మే5 న కార్మిక కవాతు చేపడుతున్నాం. ఆర్టిసి కళ్యాణ మండపం నుంచి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు ఉంటుంది. మే 7 నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మె కు వెళ్ళబోతున్నం. కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జెఏసిలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదు . యూనియన్ లకు అతీతంగా అందరు సమ్మెకు కలిసి రావాలి. సీఎం త్వరగా ఆర్టీసీ విలీనాన్ని చేపట్టాలి. ఆర్టీసీలో ప్రజాపాలన చేయాలని కోరుతున్నాం. ప్రైవేటీకరణకు మూలమైన ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలి. 2021 వేతన సవరణ చేయాలి, పెండింగ్ బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ఆర్టిసి కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వంలో ఆర్టిసి విలీన ప్రక్రియ చేపట్టాలి. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలి. సీఎం వెంటనే ఆర్టీసీలో నెలకొన్న సమస్యల పై తమ వైఖరి తెలపాలి అని డిమాండ్ చేశారు.

### సమ్మె ఆగదు : ఆర్టీసీ జెఏసి వైస్ ఛైర్మన్ థామస్ రెడ్డి

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మే 7 న సమ్మె కు వెళ్తున్నాం. ఇప్పటికే లేబర్ కమిషన్ కు సమ్మె పై లేటర్ ఇచ్చాం. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే 7వ తేది నుంచి సమ్మె జరుగుతుంది. సీఎం ఆర్టీసీ పై మీ వైఖరి చెప్పండి, మా సమస్యలను పరిష్కరించండి. చిత్త శుద్ధి ఉంటే మిగతా అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలి . ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు, ప్రై వెట్ బస్సులను నడపొద్దు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకిచ్చిన హామీల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలి. సంస్థలో పారిశ్రామిక అశాంతి కలగకుండా చూడాలని జేఏసీకోరుతోంది.

# తిరుమలలో గదుల బుకింగ్ ఇంత సులభమా?

**అమరావతి,:** శ్రీవారి భక్తులకు తిరుమల కొండపై గదులు దొరకడం అసాధ్యమనే ప్రచారం చాలా మంది భక్తుల్లో ఉంది. కానీ, తితిదే అధికారులు మాత్రం అలాంటిదేమీ లేదని సులభంగానే గదులను బుక్ చేసుకోవచ్చని చెబుతున్నారు. ఈ విషయంపై తితిదే అధికారులు ఒక వీడియోను కూడా షేర్ చేశారు. ఇందులో తిరుమలలో అందుబాటులో ఉన్న గదులను ఎలా బుక్ చేసుకోవచ్చో వివరించారు. ఈ వీడియో ప్రకారం.. తిరుమలకు వచ్చిన భక్తులు గదుల కోసం తిరుమల బస్టాండ్ దగ్గర ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ (సీఆర్ఓ)కు వెళ్లి అక్కడ ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, దర్శనం టిక్కెట్, మొబైల్ నంబర్ తదితర వివరాలతో ఒక దరఖాస్తు ఫామ్‌ను నింపాల్సి ఉంటుంది. ఆ తర్వాత కార్యాలయ సిబ్బందికి దాన్ని అందిస్తే వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన 30 నిమిషాల్లో మీ రిజిస్ట్రేషన్ మొబైల్ నంబరుకు మనకు కేటాయించిన గది వివరాలతో కూడిన ఎస్ఎంఎస్ వస్తుంది. ఇక సీఆర్‌వో కార్యాలయం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పని చేస్తుంది. అయితే, ఈ గదుల కేటాయింపు మాత్రం తొలుత వచ్చినవారికి మాత్రే ఇస్తారు. సింగిల్ వ్యక్తికి గది ఇవ్వరు. కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండాల్సివుంది. అలాగే, గదుల బుకింగ్ కోసం ఎలాంటి అడ్వాన్స్ సొమ్మును చెల్లించాల్సిన అవసరం కూడా లేదు.

# పాక్ పాచికల్ని పారనీయొద్దు!



పహల్గామ్‌లో 26 మంది నిండు ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న అభిప్రాయం రోజురోజుకూ దేశంలో బలపడుతుండగా పాకిస్తాన్ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడుతోంది. మొదటి నాలుగు రోజులూ ఉలకని, పలకని ఆ దేశం అటుతర్వాత 'తటస్థ దర్యాప్తు' రాగం అందుకుంది. ఆ మర్నాడే అణు బెదిరింపులకు దిగింది. మరోపక్క భద్రతా మండలిలో చడీచప్పుడూ లేకుండా లాబీయింగ్ సాగించి తన పాచిక పారేలా చూసుకుంది. ఇక్కడే మన లోపం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని 'తీవ్రంగా' ఖండిస్తు న్నట్టు తీర్మానం చెబుతున్నా అందులో దాడికి కారణమైన 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) సంస్థ పేరు ప్రస్తావనే లేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. చైనా ఎప్పటిలాగే పాకిస్తాన్ వాదనతో శ్రుతి కలిపింది. కానీ మన కు చాలా సన్నిహితుడనుకున్న డోనాల్డ్ ట్రంప్ ఏలుబడి అమెరికాలో మొదలైనా పాక్‌తో ఆ దేశం అంటకాగుతున్న వైనం దిగ్భ్రాంతికరం కాదా? ఈమధ్యకాలంలో బలూచిస్తాన్‌లో రైలును దారిమళ్లించి అనేకుల్ని హతమార్చిన ఉదంతంలో భద్రతామండలి అందుకు కారణమైన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పేరు ప్రస్తావించింది. 2019లో పుల్వామాలో జరిగిన ఉగ్రదాడి ఉదంతంలో సైతం జైషే మొహమ్మద్ (జేఈఎం) ప్రమేయాన్ని మండలి తీర్మానం ఎత్తి చూపింది. కానీ ఇప్పుడేమైంది? ఇక్కడికొచ్చేసరికి ఈ నీళ్ల నములుడు దేనికి? అమెరికా రూపొందించిన తీర్మానంలో తొలుత ప్రస్తావనకొచ్చిన టీఆర్ఎఫ్ పేరు ఎందుకు ఎగిరిపోయింది? ఏ సంస్థనూ మాటమాత్రంగానైనా ఖండించటానికి ముందుకురాని తీర్మానం 'అంతర్జాతీయ శాంతికీ, భద్రతకూ విఘాతం కలిగించే ఉగ్ర ఘాతుకాలపై అన్నివిధాలుగా పోరాడతాం' అని బడాయి పోవటం చిత్రం కాదా! ఆ ఘనకార్యం మేమే చేశామని విర్రవీగిన సంస్థ పేరెత్తటానికి మండలికున్న అభ్యంతర మేమిటి? అఫ్గాన్‌లో సోవియెట్ సైన్యాన్ని ఎదుర్కొనటానికి అమెరికా ఆశీస్సులతో ఉగ్రవాద శిబిరాలు నడిపిన పాపిష్టి చరిత్ర తమకుందని ఈమధ్యే పాక్ రక్షణమంత్రి అంగీకరించాడు. తాజా పరిణామాల నేపథ్యంలో అలాంటి లాలూచీ ఇంకా కొన సాగుతున్నదనుకోవాలా? ప్రధాని నరేంద్ర మోదీ మొన్న బిహార్‌లో కావొచ్చు... తాజాగా 'మన్ కీ బాత్'లో కావొచ్చు, పహల్గామ్ ఉదంతంలో బాధితులకు సరైన న్యాయం దక్కేలా చేస్తామని స్పష్టం చేశారు. పాత్ర ధారుల్ని, సూత్రధారుల్ని తీవ్రాతితీవ్రంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మంచిదే. అయితే ఈ కృషి బహుముఖాలుగా వుండాలి. ఉగ్రవాదుల్ని పట్టి బంధించటానికి ప్రయత్నించటంతో పాటు అంతర్జా తీయంగా పాక్‌ను ఏకాకిని చేయటానికి కృషి చేయాలి. ఉగ్రసంస్థల్ని కిరాయి ముఠాలుగా వాడుకుంటున్న దాని నైజాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టాలి. పాకిస్తాన్ తెరవెనకుండి భద్రతామండలి తీర్మానంలో చేయించిన మార్పులు చిన్నవేమీ కాదు. ఉగ్ర సంస్థ టీఆర్ఎఫ్‌తో పాక్ సర్కారు ఎంతగా చెట్టపట్టాలు వేసుకున్నదో మండలిలో జరిగిన పరిణామాలే తేటతెల్లం చేస్తున్నాయి. తీర్మానంలో టీఆర్ఎఫ్ ప్రస్తావన లేకుండా చేసిన క్షణాల్లోనే ఆ ఉగ్ర సంస్థ తన పాత ప్రకటన 'అధికారికమైనది' కాదంటూ స్వరం మార్చటం గమనించదగ్గది. దాడి జరిగిన వెంటనే తామే అందుకు కారకులమని చెప్పిన ఆ సంస్థ మండలిలో పాక్ వాదనకు అనుగుణంగా ఆ ప్రకటన తమది కాదనటమే కాదు... నింద మోపటం కోసం భారత సైన్యం కావాలని చేసిన పనిగా ఆ ఉదంతాన్ని వక్రీకరించే ప్రయత్నం చేసింది. లష్కరే తోయిబా విషపుత్రిక అయిన టీఆర్ఎఫ్ 2020 నుంచీ జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు పాల్పడుతోంది. ఆ సంస్థను మన దేశం నిషేధించింది కూడా! ఏదో విధంగా మన దేశాన్ని ఇబ్బందులపాలు చేయటం కోసం ఏళ్ల తరబడి స్వయంగా నిర్మించిన ఉగ్రవాద సాలెగూటిలో తానే చిక్కుకుని పాకిస్తాన్ తరచు విలవిలలాడుతోంది. 2015లో పెషా వర్ కంటోన్మెంట్ ప్రాంతంలోని పాఠశాలపై ఉగ్రవాదులు ఒక్కుమ్మడిగా విరుచుకుపడి 140 మంది బాలబాలికల్ని కాల్చిచంపారు. ఆ మరుసటి ఏడాది క్వెట్టాలో పోలీసు శిక్షణ కేంద్రం ఆవరణలోకి ప్రవేశించి 60 మందిని హతమార్చారు. ఒక యూనివర్సిటీపై దాడికి దిగి ప్రొఫెసర్‌తోపాటు 20 మంది విద్యార్థుల ప్రాణాలు తీశారు. ఈ మాదిరి ఉదంతాలు ఎన్నెన్నో. అయినా పాకిస్తాన్ వైఖరిలో ఆవగింజంతైనా మార్పు లేదు. పశ్చాత్తాపం అసలే లేదు. పహల్గామ్ దాడిని ఖండించకుండా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవటం విచారకరమంటూ ప్రకటన చేసి చేతులు దులుపుకుంది. పాకిస్తాన్ తీరు మారదని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దబాయింపు చూస్తే తెలుస్తుంది. ఉగ్రదాడిపై ఆయనగారికి 'తటస్థ, పారదర్శక, విశ్వసనీయ' దర్యాప్తు కావాలట! అసలు తన ఎన్నికే సంశయాస్పదమైంది. పాక్ సైన్యం అండదండలతో అందలమెక్కిన చరిత్ర షెహబాజ్‌ది. 2016నాటి పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఇరు దేశాల సంయుక్త దర్యాప్తును నీరు గార్చిందెవరు? పాక్ ప్రతినిధులు మన దేశం వచ్చి దర్యాప్తులో పాల్గొని వెళ్లగా, మన ప్రతినిధి బృందాన్ని మాత్రం పాక్ గడ్డపైకి అనుమతించని వైనం, తాము సేకరించిన సాక్ష్యాలను భారత్‌తో పంచుకోని తీరు షెహబాజ్ మరిచారా? 2008 నాటి ముంబై పేలుళ్ల ఉదంతంలో ఇచ్చిన సాక్ష్యాధారాలకు ఏ గతి పట్టించారో గుర్తులేదా? అణ్వాయుధ దాడికి సిద్ధమంటూ బెదిరింపులకు దిగుతున్న పాక్ దుష్ట పన్నాగాలను ప్రపంచ దేశాలకు తెలియజెప్పాలి. అందుకు దౌత్యపరంగా మరింత కృషి చేయాలి. దాంతోపాటు అన్నివిధాలా సంసిద్ధతలు పెంపొందించుకోవాలి. సామాజిక మీడియాలో కశ్మీరీలపై విద్వేషాన్ని కక్కే అవాంఛనీయ శక్తుల ఆటకట్టించాలి. ఇది కలసికట్టుగా నిలబడాల్సిన కాలమని చాటాలి.

# లోపాలు సరిదిద్దాలి



ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డిఎస్‌సి-2025 నోటిఫికేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు ఏప్రిల్ 20న వెలువడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్ రాకతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. మొత్తం 16,347 పోస్టులను ప్రభుత్వం భర్తీకి ఉపక్రమించడం స్వాగతించదగినది. కాగా నోటిఫికేషన్‌లో లోపాలు ఉద్యోగార్థులను కలవరపెడుతున్నాయి. పలు సందిగ్ధాలకు, గందరగోళానికి గురి చేస్తున్నాయి. మెగా డిఎస్‌సి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన నాటి నుంచి గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి డిమాండ్ ముందుకొచ్చింది. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను నూటికి నూరు శాతం గిరిజనులకే ఇచ్చేందుకు ఉద్దేశించిన జిఒ నెం.3 ని తాము అధికారంలోకొస్తే పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడేమో ఆ ప్రస్తావన లేకుండా డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి టీచర్ పోస్టులు భర్తీ చేయ నిశ్చయించడం చూస్తుంటే ఎన్నికల్లో గిరిజన నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని మర్చిపోయినట్లే కనిపిస్తోంది. డిఎస్‌సిలో 1,600 పోస్టుల వరకు ఏజెన్సీలో వస్తాయి. వాటిని ఇతర ప్రాంతాల వారితో నింపితే స్థానిక గిరిజన యువతకు తీరని అన్యాయం వాటిల్లుతుంది. ఇది రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంత గిరిజనుల హక్కులను కాలరాయడమే. యువత ఆందోళన బాట పట్టారు. మే 2న ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. వారి ఆందోళనలతోనైనా జిఒనెం.3ని పునరుద్ధరించి ఎన్నికల హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి కోసం ఆర్డినెన్స్ తేవాలి. డిఎస్‌సి అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తున్న మరో అంశం మార్కుల అర్హత. ఎస్‌టి, ఎస్‌సి, బిసి, వికలాంగులకు తప్పనిసరిగా 45 శాతం మార్కులుండాలన్న నిబంధన ఆయా తరగతుల అభ్యర్థులకు నష్టం కలిగిస్తుంది. ఇంటర్‌లో, డిగ్రీలో, పి.జి.లో 40 శాతం మార్కులొచ్చిన వారు డైట్, బిఇడి చేశారు. టెట్‌లో ఉత్తీర్ణత పొంది ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించారు. కాగా ఇప్పుడు 45 శాతం మార్కులను అర్హతగా పేర్కొనడం వలన వీరందరూ అన్యాయానికి గురవుతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులను ఉద్యోగానికి దూరం చేసే, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే 'మార్కుల' నిబంధనను సడలించాలని ఉద్యోగార్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అభ్యర్థులను బాధిస్తున్న మరో ముఖ్యాంశం వయో పరిమితి. ఏడేళ్లుగా డిఎస్‌సి లేదు. ఉద్యోగం కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వారి వయసు మీరిపోయింది. ఈ తరుణంలో వయో పరిమితి 47 ఏళ్లు చేయాలన్న డిమాండ్ సహేతుకమైనది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాలి. అభ్యర్థులు పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని, ఒక జిల్లాకు ఒకే పేపర్ ఉండాలన్న కోర్కెలూ వ్యక్తమవుతున్నాయి. మెగా డిఎస్‌సి కోసం కూటమి ప్రభుత్వం తొలి సంతకం చేసి దాదాపు పది నెలలైంది. నిరుద్యోగుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా నోటిఫికేషన్ వచ్చింది. కసరత్తుకు బోల్డంత సమయం తీసుకుంది. విద్యాహక్కు చట్టం, హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల పోస్టులు భర్తీ కావాలని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. పాఠశాలల విలీనం, జాతీయ విద్యా విధానం అమలు వలన టీచర్ పోస్టులు తగ్గుతున్నాయన్న ఆవేదన నెలకొంది. కూటమి ప్రభుత్వం మాత్రం 16 వేల చిల్లర పోస్టులనే భర్తీ చేస్తోంది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణతో లింకు పెట్టి కొన్ని నెలలపాటు నోటిఫికేషన్‌ను వాయిదా వేసింది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణపై పాక్షికంగానే నిర్ధారణ చేశారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు చేస్తున్నారు. జనగణన పూర్తయ్యాక జిల్లా యూనిట్ అని చెబుతున్నారు. ఎస్‌సి వర్గీకరణ పద్ధతి ప్రకారం జరగలేదంటూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు పడ్డాయి. వాటిపై కోర్టులు ఏం నిర్ణయాలు తీసుకుంటాయో వేచి చూడాలి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు 1న అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తారు. ఇంతా చేసినా విద్యా సంవత్సరంలో రెండు నెలలు గడిచిపోతాయి. ఏమైనా అవాంతరాలొస్తే ఇంకెంత ఆలస్యమవుతుందో! నోటిఫికేషన్‌లో లోపాలను సరిదిద్ది రీనోటిఫికేషన్ ఇచ్చి తమకు న్యాయం చేయాలన్న అభ్యర్థుల డిమాండ్‌ను అంగీకరించడం ప్రభుత్వ ధర్మం!

# తీర్పులు అనుకూలంగా లేకపోతే సుప్రీంనే బెదిరిస్తారా?



ఇటీవల వక్ఫ్ సవరణ చట్టం 2025 విచారణ సందర్భంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల పట్ల కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీం ధర్మాసనం వక్ఫ్ భూముల విషయంలో ఎవరి తరపున నిలుస్తోంది అన్న సందేహాన్ని బలంగా ప్రచారంలో పెడుతున్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై స్పందించే ముందు, న్యాయ వ్యవస్థ పాత్రను సరైన దృక్పథంతో విశ్లేషించడం అవసరం. వక్ఫ్ చట్టంపై కోర్టు చేసిన వ్యాఖ్యలు విచారణలో భాగంగా వచ్చిన ప్రశ్నలే కానీ, మత పక్షానికో, రాజకీయ పక్షానికో అనుకూలంగా ప్రతికూలంగా చేయబడినవి కావు. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగం. తుది తీర్పు ఇంకా రావలసి ఉంది.

### ఘటన స్థాయిని బట్టే స్పందన..

ఇటీవలే తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆక్షేపణలు ఇదే విషయాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ఆలస్యంగా స్పందించడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది సూత్రాలకు కట్టుబడి న్యాయం చెప్పే కోర్టు ధోరణికి ఉదాహరణ. ఇక 'మణిపూర్ విషయంలో కోర్టు తీవ్రంగా స్పందించింది, కానీ పశ్చిమ బెంగాల్‌లో అటువంటి స్పందన ఎందుకు లేదు' అనే విమర్శలు చేస్తున్నారు. ఇక ఆయా రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలకు పరస్పరం పోలికే లేదు. మణిపూర్లో జరిగిన ఘోరం, మహిళలపై సామూహిక లైంగికదాడి, నగ్నంగా నడిరోడ్డుపై వదిలేయడం, సామాజిక అస్థిరత మధ్య సుదీర్ఘ కాలంగా కొనసాగిన అశాంతి - ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘనకు అత్యంత దారుణ ఉదాహరణలు.. సుప్రీంకోర్టు స్పందన కూడా ఆ ఘాతుక స్థాయికి తగినట్టుగానే తీవ్రంగా వ్యక్తమైంది.




### విశ్లేషణ అవసరం!

పశ్చిమ బెంగాల్‌లో చోటుచేసుకున్న ఎన్నికల హింస, పోలీసు వ్యవస్థ వైఫల్యం వంటి అంశాలు కోర్టు విచారిస్తోంది. కానీ రెండింటికీ ఒకే స్థాయిలో, ఒకే తీరు స్పందించాలన్న తర్కం అర్ధరహితం. న్యాయవ్యవస్థ ప్రతి అంశాన్ని దాని దృఢత, స్థితిగతుల మేరకే పరిశీలిస్తుంది. ఎప్పుడూ ఒకే తీరుగా, ఒకే స్థాయిలో స్పందించదు. మణిపూర్ విషయంలో సుప్రీంకోర్టు స్పందించకపోతే, బాధిత మహిళలకు న్యాయం ఎక్కడి నుంచి లభిస్తుంది ఇది ఆలోచించాల్సిన విషయం కాదా! వక్ఫ్ సవరణ చట్టం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసి వ్యాఖ్యలను మతపరమైన కోణంలో చూస్తున్నారు. కానీ, అది భూయాజమాన్యం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ బాధ్యత వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలకు సంబంధించిన చర్చ. ఈ నేపథ్యంలో కోర్టు ప్రశ్నలు చాలా సహజమైనవి. అవి మత వ్యతిరేకమైనవి కాదు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సమీక్షకు తావిస్తే తప్పు కాదు. కోర్టు తీర్పులను, వ్యాఖ్యలను నిందించే ముందు, వాటిలోని గంభీరతను, అవసరాన్ని గుర్తించాలి. విమర్శలకంటే విశ్లేషణ అవసరం అదే ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మార్గం. న్యాయవ్యవస్థ ప్రశ్నకు అతీతం ఏంకాదు. విమర్శ ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అవసరమే! అయితే అది వివేచనతో, విజ్ఞతతో ఉండాలి. లేకపోతే న్యాయం అన్న భావనే అపహాస్యం పాలయ్యే ప్రమాదం ఉంది.

# స్పోర్ట్స్ న్యూస్

## ఇంగ్లండ్ కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్..




ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్ నాట్ స్కైవర్-బ్రంట్ ఎంపికైంది. ఈ విషయాన్ని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మంగళవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. హీథర్ నైట్ స్థానాన్ని స్కైవర్ బ్రంట్ భర్తీ చేయనుంది. కాగా ఈ ఏడాది మార్చిలో ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్సీ హీథర్ నైట్ రాజీనామా చేసింది. మహిళల యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలవ్వడంతో నైట్ ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ప్రధాన కోచ్ జాన్ లూయిస్‌పై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు వేటు వేసింది. అతడి స్థానంలో మాజీ కెప్టెన్ చార్లెట్ ఎడ్వర్డ్స్‌ను ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నియమించింది. ఇక ఇంగ్లండ్ కెప్టెన్‌గా ఎంపిక అయిన తర్వాత స్కైవర్-బ్రంట్ స్పందించింది. ఇంగ్లండ్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టడం నాకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. నేను ఎంతో అభిమానించే చార్లెట్ ఎడ్వర్డ్స్ సూచన మేరకు నా ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించనున్నాను. 2013లో అరంగేట్రం నుంచి ఇంగ్లండ్ క్రికెట్‌కు నా వంతు సహకారం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. జట్టును విజయపథంలో నడిపించడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని బ్రంట్ ఓ ప్రకటనలో పేర్కొంది. స్కైవర్-బ్రంట్‌కు కెప్టెన్‌గా అనుభవం ఉంది. హీథర్ నైట్ గైర్హాజరీలో 11 టీ20ల్లో ఇంగ్లండ్ జట్టుకు సారథ్యం వహించింది.

## పదేళ్ల వయసులోనే 90 మీటర్ల భారీ సిక్సర్లు కొట్టాడు: వైభవ్ కోచ్ ఓఝూ



14 ఏళ్ల వయసులో ప్రపంచ స్థాయి బౌలర్లను గడగడలాడిస్తూ కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన వైభవ్ సూర్యవంశీవైపు ప్రస్తుతం ప్రపంచం మొత్తం చూస్తుంది. ఈ కుర్రాడు ఎవరు..? అతని బ్యాక్ గ్రౌండ్ ఏంటి అని తెలుసుకునే పనిలో పడ్డారు క్రికెట్ అభిమానులు. ఈ క్రమంలో వైభవ్‌కు సంబ ంధించిన చాలా ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇండియా టుడే ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ చిన్ననాటి కోచ్ మనీశ్ ఓఝూ చాలా విషయాలు చెప్పాడు. బ్రియాన్ లారాకు వీరాభిమాని అయిన వైభవ్‌లో నమ్మశక్యంకాని సిక్స్ హిట్టింగ్ ప్రతిభ ఉందని వెల్లడించాడు. వైభవ్ టాలెంట్ ముందు ఈ సెంచరీ చిన్నది అన్ని అన్నాడు. వైభవ్ పదేళ్ల వయసులోనే 90 మీటర్ల భారీ సిక్సర్లు కొట్టేవాడని.. రోజూ నెట్స్‌లో 350%-%400 బంతులు ఎదుర్కొనేవాడని తెలిపాడు. వైభవ్ గురించి అతడి ఓఝూ మాటల్లో.. వైభవ్‌కు శిక్షణ ఇస్తున్న సమయంలో ఒక్కసారి కూడా తిట్టాల్సిన అవసరం రాలేదు. వైభవ్‌కు ఏ షాట్ నేర్పించినా, ఏ టెక్నిక్‌ను వివరించినా దాన్ని పునరావృతం చేయాల్సిన అవసరం లేదు. అతను వెంటనే గ్రహిస్తాడు. వైభవ్‌ను పదిన్నరేళ్ల వయసులో తొలిసారి చూశాను. ఆ వయసులోనే అతను ప్రపంచ స్థాయి బ్యాటర్ల సామర్థ్యం కలిగి ఉన్నాడు. 2022లో ఓఝూ కోచింగ్ సెంటర్‌లో నిర్వహించిన ఓ మ్యాచ్‌లో వైభవ్ 118 పరుగులు చేశాడు. ఆ మ్యాచ్‌లో అతను కొట్టిన సిక్సర్లు ఇప్పుడు ప్రజలు చూస్తున్న సిక్సర్ల మాదిరిగానే ఉన్నాయి. ప్రతి సిక్సర్ 90 మీటర్లపైనే ఉం?డింది. ఆ సమయంలోనే వైభవ్ శక్తి, ఖచ్చితత్వం అసాధారణంగా ఉండేది. ఆ రోజే వైభవ్ అద్భుతాలు చేయగలడని నమ్మాను. 14 ఏళ్ల పిల్లాడిలో ఇంత శక్తి ఎలా వస్తుందనే దానిపై స్పందిస్తూ.. వైభవ్‌లో ఈ అబ్బురపరిచే శక్తి ప్రమాదవశాత్తు వచ్చింది కాదు. అతను భారీ సిక్సర్లు కొట్టే ప్రయత్నం చేయబట్టి నాలుగేళ్లవుతుంది. వైభవ్‌లో ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. అదే కాన్ఫిడెన్స్‌తో అతను భారీ షాట్లు ఆడుతాడు. వైభవ్‌కు ఈ స్థాయి సిక్స్ హిట్టింగ్ సామర్థ్యం రావడానికి అతని కఠోర ప్రాక్టీస్ కూడా ఓ కారణం. వైభవ్ టైమింగ్, టెక్నిక్ కూడా అద్భుతంగా ఉంటుంది. అతడికి ప్రాక్టీస్‌లో రోబోలతో త్రోలు వేయించేవాడిని. వైభవ్ ఎక్కువగా ఫుల్ టాస్ బంతులకు షాట్లు ప్రాక్టీస్ చేసేవాడు. రికార్డు సెంచరీకి ముందు రోజు కూడా వైభవ్‌తో మాట్లాడినట్లు ఓఝూ తెలిపాడు. కాగా, ఐపీఎల్ 2025లో భాగంగా నిన్న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, పొట్టి క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా, ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన భారత ఆటగాడిగా రికార్డులు నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లపై 11 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఇందులో మూడు సిక్సర్లు 85 మీటర్లకు పైబడినవి కాగా.. రెండు 90 మీటర్లు దాటి ప్రయాణించాయి. కొన్ని సిక్సర్లు స్టేడియంలోని స్టాండ్స్ పైకప్పుపై కూడా పడ్డాయి.

## ఉత్కంఠపోరు.. దక్షిణాఫ్రికాపై భారత్ విజయం



శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్-2025లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ ట్రై సిరీస్‌లో భాగంగా మంగళవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 15 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. 277 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా అమ్మాయిలు.. 49. 2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. ఓ దశలో సునాయాసంగా గెలిచే కన్పించిన సౌతాఫ్రికాను భారత స్పిన్నర్ స్నేహ్ రాణా దెబ్బతీసింది. 48వ ఓవర్‌లో మూడు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్ స్వరూపాన్నే రాణా మార్చేసింది. రాణా ఓవరాల్‌గా తన 10 ఓవర్ల కోటాలో 43 పరుగులిచ్చి 5 వికెట్లు సాధించింది. దక్షిణాఫ్రికా 11 పరుగుల వ్యవధిలో ఐదు వికెట్లు కోల్పోయింది. దీంతో ఆమెకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో టాజ్మిన్ బ్రిట్స్( 107 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 109) విరోచిత శతకంతో చెలరేగింది. ఆమెతో లారా వోల్వార్ట్(43), అన్నేరీ డెర్క్సెన్(30) రాణించినప్పటికి.. వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో ప్రోటీస్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

### ప్రతీక సూపర్ ఇన్నింగ్స్..

ఇక ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో ఓపెనర్ ప్రతీక రావల్(78) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆమెతో కెప్టెన్ హర్మాన్ ప్రీత్ కౌర్(41), జెమీమా రోడ్రిగ్స్(41), మంధాన(36) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మ్లాబా రెండు వికెట్లు పడగొట్టగా..ఖాకా, క్లాస్ తలా వికెట్ సాధించారు.

## ముక్కోణపు వన్డే సిరీస్.. టీమిండియా భారీ స్కోర్




శ్రీలంకతో జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్-2025లో భారత్ ఇవాళ (ఏప్రిల్ 29) సౌతాఫ్రికాతో తలపడుతుంది (కొలొంబో వేదికగా). ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ప్రతిక రావల్ (78) అర్ధ సెంచరీతో.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (41), జెమీమా రోడ్రిగెజ్ (41), స్మృతి మంధన (36), హర్లీన్ డియోల్ (29), రిచా ఘోష్ (24) ఓ మోస్తరు స్కోర్లతో రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. భారత ఇన్నింగ్స్‌లో దీప్తి శర్మ (9) ఒక్కరే సింగిల్ డిజిట్ స్కోర్‌కు ఔట్ కాగా.. కశ్వీ గౌతమ్ 5 పరుగులతో అజేయంగా నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, ఖాకాచ, క్లాస్, డి క్లెర్క్, డెర్క్సెన్ తలో వికెట్ పడగొట్టారు. కాగా, ఈ ట్రై నేషన్ సిరీస్‌లో భారత్, సౌతాఫ్రికాతో పాటు శ్రీలంకు కూడా పాల్గొంటుంది. ఈ టోర్నీ ఏప్రిల్ 27న ప్రారంభం కాగా.. తొలి మ్యాచ్‌లో భారత్, శ్రీలంక తలపడ్డాయి. వర్షం కారణంగా 39 ఓవర్లకు కుదించిన ఆ మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంకను భారత బౌలర్లు 147 పరుగులకే ఆలౌట్ (38.1 ఓవర్లలో) చేశారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 3, నల్లపురెడ్డి చరణి, దీప్తి శర్మ తలో 2, అరుంధతి రెడ్డి ఓ వికెట్ పడగొట్టారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో హాసిని పెరీరా (30) టాప్ స్కోరర్‌గా నిలిచింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన భారత్.. 29.4 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. ఆ మ్యాచ్‌లో కూడా ప్రతిక రావల్ (50 నాటౌట్) అర్ధ సెంచరీతో రాణించింది. స్మృతి మంధన 43, హర్లీన్ డియోల్ 48 (నాటౌట్) పరుగులతో సత్తా చాటారు. ఈ టోర్నీలో భారత్ సౌతాఫ్రికా, శ్రీలంకతో మరో మ్యాచ్ ఆడుతుంది. అన్ని మ్యాచ్‌ల తర్వాత మొదటి రెండు స్థానాల్లో నిలిచే జట్లు మే 11న జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకుంటాయి.

## ఇది నా కల.. నాకు భయం లేదు: వైభవ్ సూర్యవంశీ




ఐపీఎల్ 2025లో నిన్న (ఏప్రిల్ 28) గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర శతకంతో (35 బంతుల్లో) విరుచుకుపడ్డాడు. ఈ సెంచరీతో (38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 101 పరుగులు) వైభవ్ చాలా రికార్డులు కొల్లగొట్టాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ విధ్వంసకాండ దెబ్బకు రాయల్స్ 15.5 ఓవర్లలోనే గుజరాత్ నిర్దేశించిన 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి అద్భుత విజయం సాధించింది.

### వైభవ్ సాధించిన రికార్డులు..

ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన భారత ఆటగాడు (35 బంతుల్లో)

ఐపీఎల్‌లో సెకెండ్ ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడు (క్రిస్ గేల్ (30 బంతుల్లో) తర్వాత)



ఐపీఎల్‌లో సెంచరీ, హాఫ్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడు (14 ఏళ్ల 32 రోజులు)

ఐపీఎల్‌లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు (11) కొట్టిన ఆటగాడు (మురళీ విజయ్‌తో కలిసి)

టీ20 క్రికెట్ చరిత్రలో సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడు (14 ఏళ్ల 32 రోజులు)

ఐపీఎల్‌లో హాఫ్ సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడు (14 ఏళ్ల 32 రోజులు)

ఐపీఎల్ 2025లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ (17 బంతుల్లో)

ఐపీఎల్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న అతి పిన్న వయస్కుడు

మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. శుభ్‌మన్ గిల్ (50 బంతుల్లో 84బీ 5 ఫోర్లు, 4 సిక్సర్లు), జోస్ బట్లర్ (26 బంతుల్లో? 50 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్సర్లు), సాయి సుదర్శన్ (30 బంతుల్లో 39బీ 4 ఫోర్లు, సిక్స్) సత్తా చాటడంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయల్స్.. వైభవ్ రికార్డు సెంచరీతో (38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 101 పరుగులు) చెలరేగడంతో మరో 25 మిగిలుండగానే విజయతీరాలకు చేరింది. రాయల్స్ గెలుపులో వైభవ్‌తో పాటు మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (40 బంతుల్లో 70 నాటౌట్‌బీ 9 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా కీలకపాత్ర పోషించాడు. ఆఖర్లో రియాన్ పరాగ్ (15 బంతుల్లో 32 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను లాంఛనంగా ముగించాడు. మ్యాచ్ అనంతరం వైభవ్ మాట్లాడుతూ ఇలా అన్నాడు. ఇది చాలా మంచి అనుభూతి. ఐపీఎల్‌లో సెంచరీ సాధించాలనేది నా కల. దీన్ని నా మూడో మ్యాచ్‌లోనే సాకారం చేసుకున్నాను. సీజన్ ప్రారంభానికి ముందు చేసిన కఠోర సాధనకు ఈ మ్యాచ్‌లో ఫలితం పొందాను. నేను బంతిని బాగా గమనించి ఆడతాను. నాకు భయం లేదు. నేను పెద్దగా ఆలోచించను. కేవలం ఆడటంపైనే దృష్టి పెడతాను. జైస్వాల్‌తో కలిసి బ్యాటింగ్ చేయడం చాలా బాగుంది. అతను నాకు ప్రతి విషయంలో గైడ్ చేస్తాడు. ఏమి చేయాలో, ఎలా ఆడాలో చెబుతాడు.

నాలో సానుకూల విషయాలను నింపుతాడు. కాగా, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం వైభవ్‌ను ఎంతో నిశితంగా పరిశీలించి, ఈ సీజన్ మెగా వేలంలో రూ. 1.1 కోట్లకు కొనుక్కుంది. హించినట్లుగానే వైభవ్ తొలి మ్యాచ్‌లోనే (లక్నోతో) విధ్వంకర ఇన్నింగ్స్ (20 బంతుల్లో 34బీ 2 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆడి ఆకట్టుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ తొలి బంతికే సిక్సర్ బాది అందరినీ ఆశ్యర్యపరిచాడు. ఆతర్వాతి మ్యాచ్‌లో (ఆర్సీబీ) కాస్త నిరాశపరిచినా (12 బంతుల్లో 16బీ 2 సిక్సర్లు).. కెరీర్‌లో మూడో మ్యాచ్‌లోనే విధ్వంసకర శతకంతో విరుచుకుపడ్డాడు.

## ఇంకెంత దిగజారుతారు.. కార్గిల్‌లో ఓడించినా బుద్ధి రాలేదా.. అఫ్రిది వ్యాఖ్యలకు ధవన్ కౌంటర్

పహ ల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇండి యన్ ఆర్మీపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిది అఫ్రిది చేసిన అనుచిత వ్యాఖ్యలకు టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధవన్ గట్టి కౌంటరిచ్చాడు. అఫ్రిదిని ట్యాగ్ చేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఇలా రాసుకొచ్చాడు. కార్గిల్‌లో ఓడించినా ఇంకా బుద్ధి రాలేదా..? ఇప్పటికే చాలా దిగజారారు. ఇంకెంత దిగజారుతారు. ఇలాంటి అర్ధరహిత వ్యాఖ్యలు చేసే బదులు మీ దేశ అభివృద్ధిపై దృష్టి పెట్టండి. మాకు ఇండియన్ ఆర్మీ పట్ల చాలా గర్వంగా ఉంది. భారత్ మాతా కి జై. జై హింద్ అంటూ ట్వీట్ చేశాడు. అఫ్రిదికి చురకలంటిస్తూ ధవన్ చేసిన ఈ ట్వీట్ సోషల్‌మీడియాలో వైరలవుతుంది. పాకీలకు ఈసారి మాటలతో బుద్ధి చెప్పినా ఉపయోగం లేదు. వారి అంతు చూడాల్సిందే అంటూ చాలా మంది భారతీయులు ధవన్ ట్వీట్‌కు రీట్వీట్ చేస్తున్నారు. ఇంకొంతమంది అఫ్రిది వ్యాఖ్యలపై ధవన్ స్పందించిన వైనాన్ని మెచ్చుకుంటున్నారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత అఫ్రిది ఓ టెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత ఆర్మీని కించపరిచే వ్యాఖ్యలు చేశాడు. భారత సైన్యం వైఫల్యం కారణంగానే పహల్గామ్ ఉగ్రదాడి జరిగిందని అన్నాడు. కశ్మీర్‌లో 8 లక్షల మందితో కూడిన పటిష్టమైన సైన్యం ఉన్నప్పుడు ఈ దాడి ఎలా జరిగిందని ?ప్రశ్నించాడు. దీని అర్థం మీరంతా పనికిరాని వాళ్లనేగా అంటూ భారత సైన్యంపై అవాక్కులు చవాక్కులు పేలాడు. తమ సైన్యం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత్ పాకిస్తాన్‌పై నిందలు వేస్తోందని ఆరోపించాడు. భారత్‌లో చిన్న టపాసు పేలినా పాక్‌ను నిందించడం పరిపాటిగా మారిందని విమర్శించాడు. దమ్ముంటే ఈ దాడిలో పాక్ ప్రమేయాన్నిఆధారాల సహా నిరూపించాలని సవాల్ విసిరాడు. అఫ్రిది చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట దుమారం రేపాయి. అఫ్రిదిపై చాలామంది భారతీయులు సోషల్‌మీడియా వేదికగా విరుచుకుపడ్డారు.

భారత సైన్యంపై నోరు పారేసుకున్న అఫ్రిదిపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తనదైన స్టయిల్‌లో కౌంటరిచ్చాడు. అఫ్రిది ఓ జోకర్, పనికిరాని వాడంటూ విమర్శించారు.

పనికిరాని వాళ్ల వ్యాఖ్యలపై స్పందించడం అనవసరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో గల ప్రశాంత బైసరన్ లోయలో పాక్ ఉగ్రమూకలు కాల్పులకు తెగబడి 26 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారు. ఈ ఉ?గ్రదాడిని యావత్ ప్రపంచం ఖండించింది.

ఈ దాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు తగు రీతిలో బుద్ధి చెబుతుంది. సింధు జలాల ఒప్పందం సహా చాలా విషయాల్లో పాక్‌ను కోలుకోలేని దెబ్బలు కొట్టింది.

ఆ దేశ ట్విటర్, సినిమాలపై నిషేధం విధించింది. తాజాగా పాక్‌కు చెందిన 16 యూట్యూబ్ చానెళ్లను, ఆ దేశ జర్నలిస్ట్‌లను కూడా బ్యాన్ చేసింది.





# సినిమా చిత్రం

## బాహుబలి.. అప్పుడే పదేళ్లయిందా?




ఇక ఈ దశాబ్ధ కాలంలో బాహుబలి సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా గొప్ప చర్చ సాగింది. ఇది భారతీయ సినిమా దశ, దిశను మార్చేసిన మాస్టర్ పీస్‌గా ప్రపంచ సినీచరిత్రలో నిలిచింది. భారతీయ సినిమా చరిత్రలో ఎన్నో క్లాసిక్ సినిమాలు తెరకెక్కాయి. వాటిలో టాలీవుడ్ నుంచి పాతాళ భైరవి, మాయా బజార్, బాహుబలి అని చెప్పుకోదగ్గ సినిమాలు ఉన్నాయి. ఎంపిక చేయదగిన చాలా క్లాసిక్స్ తెలుగు చిత్రసీమలో తెరకెక్కినా కానీ, ఈ డికేడ్ లో బాహుబలి విస్మరించలేనిది. క్లాసిక్ డేలో పాతాళ భైరవి, మాయా బజార్ చిత్రాలు ప్రపంచస్థాయిలో పేరెన్నిక గన్న చిత్రాలుగా గుర్తింపును తెచ్చుకున్నారు. ఇక ఈ దశాబ్ధ కాలంలో బాహుబలి సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా గొప్ప చర్చ సాగింది. ఇది భారతీయ సినిమా దశ, దిశను మార్చేసిన మాస్టర్ పీస్‌గా ప్రపంచ సినీచరిత్రలో నిలిచింది. దేశీ సినిమా పాన్ ఇండియన్ మార్కెట్లో సత్తా చాటడానికి అవసరమైన బలమైన పునాదిని వేసింది బాహుబలి. వంద కోట్లు అనే మాటను మరిపించి 500 కోట్లు 600 కోట్లు అంటూ రికార్డుల్ని వేటాడిన సినిమాగా బాహుబలి ఒక చరిత్రగా మారింది. దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి- ఆర్కా మీడియాల అసాధారణమైన ముందు చూపు, దార్శనిక ప్రచార శైలి, స్టార్ కాస్టింగ్ పెర్ఫామెన్సెస్, భారీ యాక్షన్ పార్ట్, వీఎఫ్ఎక్స్ సహా ప్రతిదీ బాహుబలిని ప్రపంచ వేదికపై కమర్షియల్ సక్సెస్ గా నిలబెట్టాయి. ఈ సినిమాలో నటించిన ప్రభాస్, రానా, సత్యరాజ్, అనుష్క, రమ్యకృష్ణ, తమన్నా వంటి నటీనటులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా బాహుబలి అనే అంకానికి భీజం పడి ఈ ఏడాది జూన్ నాటికి పదేళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భంగా ఈ మాస్టర్ పీస్ ని తిరిగి థియేటర్లలో రీరిలీజ్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. పెద్ద స్క్రీన్లలో బాహుబలి ఫ్యాన్స్ మరోసారి సినిమాని వీక్షించి ఆస్వాధించేందుకు ఆస్కారం ఏర్పడింది. బాహుబలి నిర్మాత శోభు యార్లగడ్డ ఈ ప్రకటనను సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. 2025 అక్టోబర్‌లో భారతదేశం సహా అంతర్జాతీయంగా ఈ చిత్రాన్ని తిరిగి విడుదల చేస్తామని శోభు తన ప్రకటనలో వెల్లడించారు. ఇది అభిమానులకు వేడుక అవుతుందని అన్నారు. అప్పుడే 10 సంవత్సరాలు అయిందా? అంటూ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. నేను నిజానికి నెట్‌ఫ్లిక్స్‌లో బాహుబలి 2ని తిరిగి చూస్తున్నాను. థియేటర్‌లో బాహుబలిని చూసినప్పుడు నాకు కలిగిన ఉరుములాంటి అనుభవాన్ని గుర్తుచేసుకున్నాను.. రీరిలీజ్ కి శుభాకాంక్షలు అంటూ మరో అభిమాని స్పందించాడు. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి చిత్రాన్ని ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై శోభు యార్లగడ్డ- ప్రసాద్ దేవినేని నిర్మించారు. 10 జూలై 2015న థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేయగా, రానా దగ్గుబాటి ప్రతినాయక పాత్రలో నటించారు. అనుష్క శెట్టి, తమన్నా, సత్యా రమ్యకృష్ణ పాత్రలకు గొప్ప పేరొచ్చింది. సీక్వెల్ కథతో %-%బాహుబలి 2: ది కన్‌క్లూజన్%-% 2017లో విడుదలై 1000 కోట్లు పైగా వసూలు చేయడం ఒక సెన్సేషన్.

## హిట్ 3ని హిట్ చేయాల్సిన బాధ్యత వాళ్లదే..!




శైలేష్ కొలను హిట్ యూనివర్స్ లో భాగంగా మరో 3 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా హిట్ 3. నాని నిర్మాతగా, హీరోగా రెండు బాధ్యతలను ఒకే సినిమాకు చేసిన ప్రాజెక్ట్ ఇది. అందుకే రిలీజ్ ప్రమోషన్స్ ని కూడా డబుల్ ఎనర్జీతో చేస్తున్నాడు. అఫ్కోర్స్ నాని నిర్మాత కాకపోయినా కూడా తన ప్రతి సినిమాకు ఇదే రేంజ్ ప్రమోషన్స్ చేస్తాడని తెలిసిందే. నాని హిట్ 3 సినిమా మే 1న వస్తుంది. చిత్ర యూనిట్ ఈ సినిమా కేవలం పెద్ద వాళ్లకి మాత్రమే అని చెబుతున్నారు. హిట్ 3 సినిమా ఒక క్రైమ్ థ్రిల్లర్ సినిమా.. ఇలాంటి జోనర్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్ చాలా తక్కువమంది ఉంటారు. ముందు ఫ్యామిలీ ఆడియన్స్ ఈ టైప్ సినిమాలు చూడటానికి ఇష్టపడరు. యూత్ ఆడియన్స్ కూడా కొంతమంది మితిమీరిన వైలెన్స్ ని చూడటానికి ఇష్టపడరు. కానీ హిట్ 3 విషయంలో నాని చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. హిట్ 3 ని హిట్ చేయాల్సిన బాధ్యత ఎవరిది అంటే ఎవరైతే క్రైం థ్రిల్లర్ సినిమాలు చూసి ఎంకరేజ్ చేస్తారో వాళ్లది. అంతేకాదు అన్యాయం పట్ల అర్జున్ సర్కార్ లా చేయాలని అనుకునే వారంతా చూడాలి. ఇదే మోటోతోనే నాని అండ్ టీం హిట్ 3 చేశారు. ఐతే సినిమాలో బ్లడ్ బాత్ సీన్స్ ఏదో కావాలని చేసినట్టు కాకుండా అందుకు తగిన మంచి ఎమోషన్ ఉంటుందని నాని బల్ల గుద్ది మరీ చెబుతున్నాడు. ఒక సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చేముందు తను ఒక ఆడియన్ లా చూసి ఎంజాయ్ చేస్తాడు, జడ్జ్ చేస్తాడు కాబట్టే నాని సక్సెస్ రేటు అలా ఉంది. హిట్ 3 విషయంలో కూడా నాని కాన్ ఫిడెన్స్ అదే అనిపిస్తుంది. ఎవరైతే థ్రిల్లర్ సినిమాలు చూస్తారో వాళ్లకి కచ్చితంగా ఈ సినిమా నచ్చుతుందని అంటున్నాడు. అంతేకాదు నాని ఈ సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని ఊరిస్తున్నాడు. ఆల్రెడీ కార్తీ క్యామియో ఉందని లీక్ అవ్వగా అది ఎలా ఉంటుందో అనే ఎగ్జైట్ మెంట్ ఉంది. సో మే 1న నాని హిట్ 3 ఈ ఫ్రాంచైజీ ఫలితాలను రిపీట్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. నాని సెంటిమెంట్ ప్రకారం రాజమౌళి వచ్చి సినిమాను ఎంకరేజ్ చేశాడు కాబట్టి హిట్ 3 కూడా బాగానే వర్క్ అవుట్ అయ్యేలా ఉంది.

## కూలీ పోటీలో ఉన్నాడా..?

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా కూలీ. ఖైదీ, విక్రం, లియో సినిమాలతో లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ యూనివర్స్ లోకి సూపర్ స్టార్ రజినీని కూడా తెస్తున్నాడు లోకేష్. రజిని కూలీ సినిమా ముగింపు దశలో ఉందని తెలుస్తుంది. ఐతే ఈ సినిమా రిలీజ్ విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. అసలైతే రజినీకాంత్ కూలీ సినిమాను ఆగష్టు 14న రిలీజ్ ఫిక్స్ చేశారు. అసలైతే సమ్మర్ రిలీజ్ అనుకున్న ఈ సినిమా కాస్త ఆగష్టుకి వెళ్లింది. ఐతే అనుకున్నట్టుగా ఆగష్టు 14కి సినిమా వస్తుందా లేదా అన్న డౌట్ మొదలైంది. ఎందుకంటే ఆగష్టు 14న హృతిక్ రోషన్, ఎన్ టీ ఆర్ కలిసి నటిస్తున్న వార్ 2 రిలీజ్ అవుతుంది. ఆ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో భారీగా రిలీజ్ చేస్తున్నారు. కూలీ సినిమాకు పోటీగా ఈసారి ఎన్ టీ ఆర్, హృతిక్ రోషన్ వార్ 2 వస్తుంది. ఈ రెండు సినిమాల మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ జరగనుంది. ఐతే రజినీ కూలీ రిలీజ్ విషయంపై ఎలాంటి అప్డేట్స్ ఇవ్వట్లేదు. లోకేష్ ఇదివరకు సినిమాల కన్నా కూలీ మీద స్పెషల్ ఫోకస్ చేస్తున్నాడు. రజినీ కూలీ సినిమాలో మన టాలీవుడ్ కింగ్ నాగార్జున తో పాటు కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కూడా నటిస్తున్నారు. ఈ ఇద్దరి పాత్రలు కూడా సినిమాలో సర్ ప్రైజింగ్ గా ఉంటాయని తెలుస్తుంది. ఒకవేళ ఆగష్టు 14న వార్ 2 కి పోటీగా వచ్చినా అక్కడ రజినీకాంత్ కి తోడుగా నాగార్జున, ఉపేంద్రలు కూడా ఉన్నారు కాబట్టి టఫ్ ఫైట్ ఉంటుందని చెప్పొచ్చు. రజినీకాంత్ కూలీ సూపర్ స్టార్ ఫ్యాన్స్ కి స్పెషల్ ట్రీట్ ఇచ్చేలా ఉంటుందని చిత్ర యూనిట్ అంటున్నారు. జైలర్ తో సూపర్ కంబ్యాక్ ఇచ్చిన రజినీకాంత్ కూలీ తో నెక్స్ట్ లెవెల్ సక్సెస్ అందుకుంటాడని అంటున్నారు. ఐతే ఫ్యాన్స్ మాత్రం సినిమా నుంచి అప్డేట్స్ రావట్లేదన్న విషయంలో అప్సెట్ గా ఉన్నారు. మరి లోకేష్ కూలీ అప్డేట్స్ పై కాస్త దృష్టి పెడితే బాగుంటుందని చెప్పొచ్చు. కూలీ, వార్ 2 పోటీ పడ్డా రెండు వేరు వేరు జోనర్ సినిమాలు కాబట్టి ఇబ్బంది ఉండదు. అంతేకాదు సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ గా ఈ ఫైట్ ని చెప్పుకోవచ్చు.




## అఖండ 3: సర్ ప్రైజ్ ఇవ్వబోతున్న బిగ్ స్టార్



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ 2 - తాండవం' షూటింగ్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అఖండ సృష్టించిన ప్రభంజనం తర్వాత ఈ కాంబో నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. టైటిల్ వీడియో విడుదలైనప్పటి నుంచే మూవీపై క్రేజ్ మామూలుగా లేదు. బాలయ్య మాస్ యాటిట్యూడ్, బోయపాటి మాస్ ట్రీట్‌మెంట్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లవైపు రప్పించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇంతలోనే అఖండ 3కి సంబంధించిన ఆసక్తికర రూమర్స్ తెగ వైరల్ అవుతున్నాయి. అఖండ 2 పూర్తి కాగానే అఖండ 3 ప్రీ-ప్లానింగ్ మొదలైనట్టు టాక్. ఇప్పటికే బాలీవుడ్ స్టార్స్‌తో కూడిన విలన్ క్యారెక్టర్‌లను ఫిక్స్ చేయాలనే ఆలోచన బోయపాటి టీం చేస్తున్నట్టు సమాచారం. అఖండ 2లో సంజయ్ దత్ పాత్ర మేజర్ అట్రాక్షన్ కానుందనే టాక్ వినిపిస్తోంది.

ఇప్పుడు అఖండ 3 కోసం సన్నీ డియోల్ పేరూ గట్టిగా వినిపిస్తోంది. లేటెస్ట్ గా అఖండ 2 సినిమా జార్జియాలో కొత్త షెడ్యూల్‌ను ప్రారం భించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్‌కు స్పెషల్ ఆకర్షణగా బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ జాయిన్ అవు తున్నారట. అయితే అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, సన్నీ డియోల్ ఈ సినిమాలో కేవలం గెస్ట్ రోల్‌లో మాత్రమే కనిపించబోతున్నారని తెలుస్తోంది. పూర్తి లెంగ్త్ విలన్ రోల్ అనుకోకుండా, ఒక కీలకమైన చిన్న పాత్రలో ఫుల్ పవర్ ప్యాక్ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వనున్నారని సమాచారం. సన్నీ డియోల్ పాత్ర గురించి కొన్ని రిపోర్ట్స్ ప్రకారం, ఆయన గెస్ట్ రోల్ అఖండ ఫ్రాంచైజీలో మూడో భాగానికివేదిగా మారే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ, సన్నీ డియోల్ అఖండ యూనివర్స్‌లో ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకుల్లో మంచి ఉత్సాహాన్ని రేపుతోంది. సన్నీ డియోల్ తన లేటెస్ట్ చిత్రం 'జాట్'తో బా క్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్నారు. 100 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా విజయంతో సన్నీ డియోల్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ఈ హవాలో అఖండ 2లో గెస్ట్ రోల్ చేయడం ఆయన కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చేలా చేస్తుందా అనే ఆసక్తి అందరిలో ఉంది. మొత్తం మీద అఖండ 2లో సన్నీ డియోల్ గెస్ట్ రోల్ సినిమాకు అదనపు మసాలా జోడించనుంది. బాల య్య పవర్, బోయపాటి మాస్ ట్రీట్‌మెంట్‌తో కలిసి సన్నీ సర్ప్రైజ్ అప్పియరెన్స్ ప్రేక్షకులకు ఫుల్ కిక్ ఇచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మరి అధికారిక వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయో చూడాలి

## ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో



అవమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది. 19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ సింపుల్ అండ్ గ్లామర్ ఔట్ ఫిట్‌ను ధరించింది. చూపు తిప్పుకోనివ్వకుండా హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అందమైన ఈ ఖిలాడీ బ్యూటీని ఈ ఫోటోల్లో చూస్తూ ఉంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో చేస్తున్నా కూడా టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. డీ గ్లామర్ పాత్రలతో పాటు, గ్లామర్ పాత్రలకు రెడీ అంటూ అన్ని రకాలుగా నటించేందుకు సిద్ధ పడే ఈ అమ్మడు ముందు ముందు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమిళ తండ్రి, తెలుగు తల్లికి 1998లో ఆగస్టు 21న డింపుల్ హయతి జన్మించింది. పుట్టడం ఏపీలో అయినా పెరగడం మాత్రం హైదరాబాద్‌లోనే జరిగింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టడం కోసం కొన్ని జాతకాలు, ఇతర విషయాలను పరిగణలోకి తీసుకుని తన పేరుకు ముందు హయతిని జత చేసుకుంది. టాలీవుడ్‌లో ఈమెకు చాలా ప్రయత్నాల తర్వాత అవకాశం దక్కింది. మొదటి సినిమా విజయం దక్కించుకోక పోవడంతో ఆఫర్ల కోసం ఎక్కువ రోజులు వెయిట్ చేయాల్సి వచ్చింది. ఐటెం సాంగ్స్‌కి, వెబ్ సిరీస్‌లకు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాస్త సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తే తమిళనాట ఈ అమ్మడికి వరుస ఆఫర్లు దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499